1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

ఆదివారం | జనవరి 07, 2024 | www.navatelangana.com

హన్మకొండ ట్రాఫిక్ ఎస్సై డేవిడ్ సస్పెన్షన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వాహనదారుడి నుండి లంచం తీసుకున్న ఆరోపణలపై హన్మకొండ ట్రాఫిక్ ఎస్సై డేవిడ్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. మూడ్రోజుల కిందట ములుగు రోడ్డు వద్ద ట్రాఫిక్ ఎస్సై డేవిడ్ ఒక వాహనదారుడి నుంచి లంచం తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను హెడ్ క్వార్టర్‌కు పిలిపించి విచారణ చేశారు. విచారణలో ఆరోపణలు నిర్ధారణ చేసుకున్న అనంతరం ఆయన్ను సస్పెండ్ చేశారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇన్ఫర్ డైరెక్టర్ వివి.సాయిరెడ్డి, కిరణ్ అడ్డాల, ఇన్ఫర్ పిఎం నేహాలు అన్నారు. మండలంలోని ఆర్డీఎఫ్ రోళ్లకల్ పాఠశాలను శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు అందించిన నిధులతో నిర్మించిన నూతన స్టేజీ, టాయిలెట్ బ్లాక్ ను వారు ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి విద్యను గురించి తెలుసుకొని బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాషబోయిన రాములు, కరస్పాండెంట్ ఆర్.అశోకాచారి, కల్లెడ ఇంచార్జీ ప్రిన్సిపాల్ మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ప్రొఫెసర్ దయాకర్



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ శనివారం చివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రచార కో-ఆర్డినేటర్‌గా అవకాశం ఇచ్చినందుకు గాను రేవంత్ రెడ్డికి ధన్యవాదా లు తెలిపారు. అదే విధంగా తమకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినందుకు దయాకర్‌ను ముఖ్యమంత్రి అభినదించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో దయాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉన్నత విద్యను, విశ్వ విద్యాలయాలను ప్రక్షాళన చేయాలని, గత రెండున్నరేళ్లుగా యూనివర్సిటీలో వీసీల పాలన అస్తవ్య స్తంగా వుందని వెంటనే ఉన్నత విద్యకు న్యాయం చేయాలని, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అన్ని వర్గాల పేద విద్యార్థిని, విద్యారులకు కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించే దిశగా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించారు.

కార్పొరేటర్‌పై అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గం డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషిపై ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయి ప్రసన్న తెలిపారు. శనివారం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ డబ్బుల లావాదేవీ కి సంబంధించిన విషయంలో 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి దేశాయిపేటకు చెందిన మహిళను మానసికంగా వేధించడంతోపాటు లైంగికంగా వేధిస్తూ కులంపేరుతో దూషించాడాన్న ఆరోపణల నేపథ్యంలో విచారించి కార్పొరేటర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ను శుక్రవారం రాత్రి నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు విషయం సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొట్టింది.

కలెక్టరేట్ ఎదుట ఎంఎస్‌పీ ధర్నా

నవతెలంగాణ-వరంగల్



జనవరి 6 న మాదిగ విద్యార్థుల జాతీయ మహాస భ గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించేందుకు నిరాక రించిన ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వైఖరికి నిరసనగా వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలోఎంఎస్‌పీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసానిగోపాల్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధూ, జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న, కోట రాజు, మదాసుస్వామి, ఎంఎస్‌పీ నర్సంపేట డివిజన్ మహిళా కన్వీనర్ గుంపుల మాలతి, శ్రీనివాసచారి, సాంబయ్య, రాజు, యకయ్య, శారద ,రజిత, అలేఖ్య, శారద, ఆరోగ్యమ్మ, సరోజన, స్వప్న, సుధారాణిలు పాల్గొన్నారు.

ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రజా పాలన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో శ్రీధర్ రాజ్ అన్నారు. మండలంలోని చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ కుండే మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగుసూచనలు చేశారు. గ్రామసభలో అందించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫణి కుమార్, ఏఈఓ వినయ్, ఏపిఎం ఈశ్వర్, పిఎస్ మమత, ఏఎన్ఎం ఆశ అంగన్వాడి టీచర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన చింతపట్ల పాపారావు ఇటీవల మతి చెందగా విషయం తెలుసుకొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శనివారం పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పాపారావు మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు శ్రద్ధతో విద్యనభ్యసించాలి


నవతెలంగాణ-గీసుగొండ



పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధతో విద్యను విద్యనభ్యసించి పరీక్షల్లో మార్కులు తెచ్చుకొని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోటివేషన్ స్పీకర్ జరాజపు సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని గంగాదేవిపల్లి, బొడ్డు చింతలపల్లి, 15వ డివిజన్ గొర్రెకుంటలో పాఠశాలలో కెరీర్ అండ్ గైడెన్స్, మోటివేషన్ స్పీకర్ జరాజపు సురేష్‌యాదవ్ విద్యార్థులను గైడ్ చేసే ప్రోగ్రాం నిర్వహించారు.మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు పరీక్షలకు ఎలాసన్నద్ధమవ్వాలో, ఎంత సమయం కేటాయించాలోవారికి వివరించారు, ప్రతి విద్యార్థి లక్ష్యంతో, ప్రతి సబ్జెక్టును ఇష్టంతో చదవాలని అప్పుడే మీగమ్యాన్ని చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రజాక్, అనిత, కుమారస్వామి, కొక్కొండ శ్రీకాంత్, సుమన్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని కొనయమా కులకు చెందిన బొంత ఏల్లయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శిరీసె శ్రీకాంత్ యూత్ నాయకులు రాపోలు సజన్,ఎండి అజార్,వజ్ర విజయ్,అఖిల్‌లతో కలిసి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.

హనుమకొండ నగరంలో ట్రాఫిక్ ఫికర్ ...

ఓం నమఃశివాయ మాయాజాలం

- వన్‌షాపింగ్, మాంగళ్య మాల్స్ ముందు ట్రాఫిక్ రూల్స్ బేఖాతరు
- పోలీసు, మున్సిపల్ శాఖల మధ్య కొరవడిన సమన్వయం
- వాహనదారులకు తప్పని తిప్పలు .. ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించని వైనం





నవతెలంగాణ-హనుమకొండ

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగకపోవడంతో పాటు నిబంధనలు అతిక్రమించి షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణం చేపట్టడంతో నగరంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది బడావ్యాపారులు తమ పరపతితో ప్రజాప్రతినిధులను, ఆయా శాఖల ఉన్నతాధికారులను, పోలీసులను ప్రసన్నం చేసుకొని నగరంలో నిబందనలకు విరుద్ధంగా షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణాలను చేపట్టడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ రూల్స్ కాపాడవలసిన పోలీసులు, మున్సిపల్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నిర్మాణాలను తొలగించే మున్సిపల్ శాఖ అధికారులు అంతా హనుమకొండ నగరంలో ఓం నామస్మరణలో పరవశించి పోతున్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని ప్రధాన రహదారి పక్కన పొట్టకూటి కోసం కూరగాయలు అమ్ముకుంటూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్న పేదవారిని నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ప్రధాన రహదారి పక్కనే నక్కలగుట్టలోని ప్రముఖ షాపింగ్ మాల్ మరియు నయీమ్ నగర్ పెట్రోల్ పంపు లోని మరొక షాపింగ్ మాల్ ముందు విచ్చలవిడిగా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. మరోవైపు ప్రధాన రహదారిని పూర్తిగా ఆక్రమించుకొని సెట్ బ్యాక్ కూడా లేకుండా ఇనుప రాడ్లతో ప్రధాన రహదారిపై ఇష్టం వచ్చిన రీతిలో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నారు.

రాజకీయ నాయకుల అండదండ

నగరంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త అయిన ఈ షాపింగ్ మాల్స్ యజమానికి గత ప్రభుత్వ రాజకీయ నాయకుల అండ దండ దండిగా ఉండేది. ఆ కారణంతో పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం మారింది కాబట్టి ఇప్పటికైనా ఇక్కడ పోలీసులు ఎలా వ్యవహరిస్తారరో వేచిచూడాలి

షాపింగ్ మాల్స్ ముందు ప్రైవేట్ సెక్యూరిటీతో హల్ చల్

సహజంగా నగరంలో ప్రతి షాప్ లేదా దుకాణం ముందు వినియోగదారులకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేస్తారు కానీ ఈ షాపింగ్ మాల్స్ ముందు ప్రైవేటు సెక్యూరిటీతో తమ షాపులకు వచ్చే వాహనదారులను కూడా వాహనాలకు పార్కింగ్ సౌకర్యం లేదని పక్క షాపింగ్ మాల్స్ ముందు పార్కింగ్ చేపిస్తున్నారు. వీరి షాపింగ్ మాల్స్ ముందు మాత్రం వారి యజమానుల కార్లను దర్జాగా పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

ప్రతి పండుగకు వాహనదారులకు చుక్కలే..

ఏ పండుగ వచ్చినా షాపింగ్ మాల్స్‌కు వచ్చే వినియోగదారుల రద్దీతో వాహన దారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ట్రాఫిక్ సమస్య లేకుండా నియంత్రించవలసిన ట్రాఫిక్ పోలీసులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు. ప్రధానంగా స్వయంగా పోలీస్ కమిషనరేట్ ఎదురుగా ఉన్న ప్రముఖ షాపింగ్ మాల్ ముందు ట్రాఫిక్ అవస్థలు చెప్పనక్కర్లేదు అక్కడ షాపింగ్ మాల్‌కి పర్మిషన్ ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదు. ప్రధాన రహదారికి సెట్ బ్యాక్ లేకుండా బారికేడ్లను ఏర్పాటుచేశారు. ప్రతిరోజు సాయంత్రం ఇక్కడ ట్రాఫిక్ సమస్యతో, ఆటోలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అటు పోలీసులు ఇటు గ్రేటర్ మున్సిపల్ అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

ట్రాఫిక్ పోలీసులు శ్రద్ధ చూపాలి : రాజు

ఆగారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ షాపు నిర్వాహకులు



నేను ఆగారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ లో ఒక షాపు నడిపిస్తున్నాను. పక్కనే ఉన్న షాపింగ్ మాల్ కు వచ్చే వినియోగదారుల వాహనాలను కూడా మా షాపింగ్ కాంప్లెక్స్ ముందు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో మా షాపింగ్ కాంప్లెక్స్ లోకి వచ్చే వారదారులకు పార్కింగ్ లేకుండా పోతుంది కనీసం మా వాహనాలకు కూడా పార్కింగ్ స్థలం లేకుండా పోతుంది దయచేసి ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు శ్రద్ధ చూపించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి.

గోదాదేవి తిరుకళ్యాణ మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-మట్టెవాడ



చరిత్రకు నిలయమైన వరంగల్ నగరం నడిమధ్యన గోవిందాది కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతులైన శ్రీ గోవింద రాజ స్వామి దేవస్థానంలో సంక్రాంతి సందర్భంగా గోదాదేవి కళ్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వ హించుటకు ప్రభుత్వం సహకరిస్తుందని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గోవిందరాజ స్వామి దేవస్థానంలో 14న ఆదివారం శ్రీ గోదాదేవి తిరు కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల ప్రకాష్‌తో కలిసి దేవదాయ శాఖమంత్రి కొండా సురేఖను ఆమె నివాసంలో శనివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించిన ఆలయ అర్చకులు మంత్రి తో కళ్యాణ మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ వరంగల్ నడి బొడ్డున గోవిందరాజుల ఆలయం ఉండడం మనకు అదృష్టమని శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అభివద్ధికై గుట్టపైకి రోడ్డు మార్గము అదేవిధంగా గోవిందాల గుట్టను అభివృద్ధి గురించి అదే విధంగా ఆలయం చుట్టూ అన్యాక్రాంతమైన దేవాలయ భూమిగురించి అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గుట్టపై కి రోడ్డు మార్గం ద్వారా భక్తులు దర్శించుకుంటకు ఏర్పాటు చేస్తానని అదేవిధంగా శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయాన్ని అతి త్వరలో అభివద్ధి పనులు జరుగుటకు దేవాదాయ శాఖ డి సికి ,ఏసీ కి ఆదేశాలు ఇస్తాను అని ఆలయ అర్చకులకు ఆమె ఇచ్చారు.

17లోపు దరఖాస్తుల నమోదు పూర్తి చేయాలి : కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

నిర్దిష్ట గడువులో దరఖాస్తుల నమోదు పూర్తి కావాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం లో ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల నమోదుపై అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశం మేరకు ఈనెల 17 లోగా ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ఎంట్రీ పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు ఆఫీసర్లు నిబద్ధతతో వ్యవహరించాలని ప్రతి వార్డు నుండి 4వేల కంటే మించి దరఖాస్తులు వచ్చే అవకాశం లేదని, నమోదు చేసే దరఖాస్తు లకు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక నంబర్ జారీ చేయడం జరుగుతుందనిఆపరేటర్లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించి రోజు వారి నమోదు సమాచారం అందజేయాలనిన్నారు. వార్డు ఆఫీసర్‌లు, సూపర్ వైజర్‌లు ఉన్నతాధికారులకు సమాచార నమోదును ఎప్పటికపుడు పరిశీలించి డేటా నమో దులో తప్పుకు లేకుండా వివరాలు పక్కాగా నమోదు జరిగేలా చూడాలని పేర్కొన్నారు. వివరాల నమోదు కు సంబంధించి వాట్స్ ఆప్ గ్రూప్ తయారు చేయాలని ఐటి మేనేజర్‌ను ఆదేశించారు. డేటా నమోదు అనేది అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమీషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు అని సుర్ రషీద్, రవీందర్ యాదవ్,ఎస్ ఈ లు కష్ణ రావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, టీపీఆర్ఓ కోలా రాజేష్ కుమార్,హెచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరానికి నాలుగవసారి ఓడీఎఫ్ ++

నవతెలంగాణ-వరంగల్

బల్దియా మకుటంలో మరో మారు కలికితురాయి చేరింది. కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎంఒయూఏ) మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఓపెన్ డెఫికే షన్ ఫ్రీ ++ జాబితాలో నగరానికి చోటు దక్కింది. వరుసగా నాలుగు సార్లు 2020, 2021, 2022, 2023 సంవత్సరాల్లో ఓడీ ఎఫ్ ++ లో చోటుదక్కడంతో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్‌ను దాటి ఘనత సాధించిన అతికొద్ది నగరాల్లో చోటు దక్కింది. మహా నగరంలో బహిరంగ రహిత మల, మూత్ర విసర్జనకు తగినన్ని పబ్లిక్‌టాయిలెట్లు, ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆధునిక విధానాల ద్వారా టాయిలెట్లు నిర్వహణ, శాస్త్రీయ పద్ధతుల్లో మానవ వ్యర్థాల శుద్ధికరణ చేప ట్టడం జరుగుతున్నది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో చేపట్టి అనుసరిస్తున్న సానిటేషన్ సంబంధ విధానాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశారు.నగరానికి ఓడీఎఫ్++లో నాలుగోసారి సర్టిఫికెట్ దక్కడంపట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, అందులో సౌకర్యాల ఏర్పాట్లతో పాటు మురుగునీరు శుద్ధికరణ మానవ వ్యర్థాల శుద్దికరణ శుద్దికరణలో చేపట్టిన విధా నాలు, గహాల నుండి మలాన్ని సేకరించడానికి బల్దియా నుండి సెప్టిక్ ట్యాంక్ లకు అనుమతులు మంజూరు చేసి ప్రతి 3 సంవత్సరాలకు తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరచేలా పర్యవేక్షిస్తూ అవలంభిస్తున్న విధానాలనుపరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం అత్యుత్తమ నిర్వహణకు నగ రాన్ని ఎంపిక చేసి సర్టిఫికెట్ అందజేస్తున్నారని మేయర్ తెలిపారు.ఇదే స్ఫూర్తితో 2023 స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో మెరుగైన ర్యాంక్ సాధిస్తామని తెలిపారు. బల్దియాకు ఓడీ ఎఫ్ ప్లస్ ప్లస్ వరుసగా నాల్గవ సారి దక్కడానికి సహకరించిన జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్‌బాషాతోపాటు ప్రతి ఒక్కరికీ మేయర్ ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని చౌళ్ళపల్లి గ్రామానికి చెందిన భరాస పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ కంచ రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరినీ కంటికి రెప్పలాకాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, మండల కాం గ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, పూ జారి ధర్మేందర్, కుక్కరకొండ రాజు, యూత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా ముందుకుసాగాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు ముందుకు వేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు.మండల కేంద్రంలోని జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు పెన్నులు, పరీక్షప్యాడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నతస్థితి, ఎదుగుదల కోసం ప్రత్యేక లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు నిబద్ధత తో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకుని చదివి మీ తల్లదండ్రులు,పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ సునీల్ రావు, పట్టణ అధ్యక్షుడు కూసంరాంచందర్, ఎంపిటిసి బోట్ల మహేంద్ర, నాయకులు దారం పూర్ణ చందర్, సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీజీవోలో ఇంజనీరింగ్ అధికారుల చేరిక

నవతెలంగాణ-వరంగల్



బల్దియా ఇంజనీరింగ్ అధికారుల చేరిక సంఘా నికి అదనపు బలంఅని టీజీఓ అధ్యక్షులు జగన్మోహ న్‌రావు అన్నారు. బల్దియాకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎస్‌సీపీఎస్ ఈ యూ డిపార్ట్‌మెంట్ ఫోరం కన్వీనర్, బల్దియా ఏఈ దొడ్డిపాటి హరికుమర్ ఆధ్వ ర్యం లో తెలంగాణ గెజి టెడ్ అసోసియేషన్‌లో చేరుతున్న సందర్భాన్ని పుర స్కరించుకొని హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని టీజీఓ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా ఇంజనీరింగ్‌కు చెందిన ఏఈల చేరడంతో అదనపు బలం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కార్తీక్ రెడ్డి, ప్రవలిక, మోజమిల్, సౌజన్య, రాగి శ్రీకాంత్, మేనక, అజ్మీరా శ్రీకాంత్, విజయ లక్ష్మి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

- లీగల్ సెల్ అథారిటీ చైర్మన్, జడ్జి శాలిని లింగం

నవతెలంగాణ-ఆత్మకూరు



యువత మత్తు పదార్థాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని పరకాల తాలూకా లీగల్‌అథారిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ శాలిని పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గూడెప్పాడ్ శివారు విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మత్తుపదార్థాలు వాడకం వల్ల జరిగే పర్యవసానాలపై విట్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, వ్యసనాల పైన, సైబర్ సైబర్ నేరాల బారిన పడకుండా యువత విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలతో నిర్దిష్టమైన ప్రణాళికతో చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె పిలుపునిచ్చారు. చెడు మార్గం ఎంచుకుంటే జీవితాలు నాశనం అవ్వడమే కాకుండా కన్న తల్లిదండ్రులకు సమాజానికి చెడుతలపెట్టిన వారు అవుతారని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రమౌళి, సీనియర్ న్యాయవాదులు రాజిరెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాస్, పరకాల ఏసిపి కిషోర్‌కుమార్, సిఐలు రవిరాజు, మల్లేష్ యాదవ్, ఏసీపీ కుమార్, విట్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ గోపాలరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలపై అట్రాసిటీ కేసు పెట్టాలి

నవతెలంగాణ-ఐనవోలు



ఎన్నికల్లో హామీలిచ్చి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి, పదేళ్లపాటు పాలించి హామీలు అమలు చేయని బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పైన ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య అన్నారు. శనివారం పున్నేలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్స్ ప్రభుత్వం చేసిన తప్పులపై ప్రజాక్షేత్రంలో ఆ పార్టీ నాయకులను నిలదీస్తామని హెచ్చరించారు. పార్లమెంటు ఎలక్షన్లో టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలకు కూడా బుద్ధి చెబుతాము కచ్చితంగా రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసేంతవరకు నిద్రపోము అని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లందుల సారయ్య, సర్పంచ్ కత్తి దేవేందర్ గౌడ్, రావుల రాజు, మామునూరు చేరాలు, మామునూరు నర్సయ్య, కత్తి సుధీర్, ఎండి గౌస్ పాషా, బోళ్ల అశోక్, శాతాల రాజు, మామునూరు బాబు, ఇల్లందుల రాజేష్, కత్తి శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మొండ్రాయిని మండలం చేయాలని వినతి

నవతెలంగాణ-సంగెం



మొండ్రాయి గ్రామాన్ని మండలం చేయాలని ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామంలోని ప్రజల అందరూ, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు కలసి కార్యక్రమంలో తహశీల్దార్ రాజుకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని వినతిపత్రం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనుకటి రాణిమొగిలి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి, కక్కెర్ల వీరస్వామి,మడత కేశ వులు, పెండ్లి రాములు, ఇజ్జగిరి రాజేశ్,అనుముల కుమారస్వామి, పరికి యాకయ్య,చాతాల్ల అంజి, బోగి కమలాకర్, చాతల్ల బాబు, పరికి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : నాయిని



నవతెలంగాణ-కాజీపేట

అర్హులందరికీ పథకాలు అందజేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 62 డివిజన్ సోమిడి కమ్యూనిటి హాల్ నందు శనివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయిని రాజేందర్ రెడ్డి హాజరై దరఖాస్తు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీ స్కీమ్ లను అమలు చ్రేస్తామని వాగ్దానం చేసిన నేపథ్యంలో ప్రజాపాలన పేరుతో లబ్దిదారుల నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి సమస్యపై స్పందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అర్హులైన దరఖాస్తుదరులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రజలుఆందోళన చెందవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా చేస్తుందన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, తహశీల్దార్ బావుసింగ్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, సుంచు అశోక్, నాయకులు మహమ్మద్ అంకుష్, నాగపూరి లలిత, రంగు సుధీర్, బుర్ర బాబు రావు, ఆంజనేయులు, షేక్ అజ్గర్, పోగుల సంతోష్, శివలు పాల్గొన్నారు.

అక్షర జ్ఞానాన్ని మించిన సంపద లేదు

నవతెలంగాణ-హసన్‌పర్తి



అక్షరజ్ఞానాన్ని మించిన సంపద లేదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జట్టి యుగంధర్ అన్నారు. మండలంలోని బైరాన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కల్లెబోయిన కుమారస్వామి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు స్ఫూర్తితో విద్యార్థులకు పుస్తకాలు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్నామన్నారు. అక్షరజ్ఞానంతో అన్నీసాధించవచ్చని సమాజానికి బోధించిన మార్గదర్శి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జట్టి కుమారస్వామి, జట్టిసాయి కిరణ్, జట్టి సంజయ్, బండి నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సెలవు దినాల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2024 సంవత్సరం కార్మికుల వేతనం తో కూడిన సెలవు దినాల క్యాలెండర్‌ను శనివారం హనుమకొండ లోని పిఎస్.మూర్తి క్లాత్ స్టోర్స్ యాజమాన్యం, బట్టల వర్తక సంఘం నాయకులు పుల్లూరు నర్సింహ మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. షాప్ షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ లేబర్ కమిషనర్ ప్రకటించిన వివిధ ప్రవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు 2024 సంవత్సరంలో నిర్ణయించిన జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మార్చ్ 9 మహాశివరాత్రి మరుసటి రోజు, ఏప్రిల్ 11 రంజాన్, మే 1 కార్మికుల దినోత్సవం మేడే, జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతి, ఆగస్టు 12 విజయదశమి మరుసటి రోజు, డిసెంబర్ 25 క్రిస్మస్ , క్యాజువల్ లీవ్స్ 12, సిక్‌లీవ్స్ 12, హర్నెట్ లీవ్స్ 15, ప్రతి ఆదివారం సెలవు, వేతనంతో కూడిన సెలవు దినాలను వివిధ సంస్థల పని చేస్తున్న కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గండు సత్యం యాదవ్, వేల్పుల వీరేశం పటేల్ ,నీరజ, పిండి లక్ష్మ న్, కారుణ్య, మంజుల, శోభ, రాసమల్ల సదానందం కార్మికులు పాల్గొన్నారు.

కొంగర జగన్ మోహన్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-కాజీపేట

ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ కొంగర జగన్ మోహన్ కు ఆయన ఛాంబర్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధ సుధాకర్,పాల రవికుమార్, జట్టి విక్రమ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భారత న్యాయ సహిత సెక్షన్ 104ను రద్దు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ



ఆర్టీసీ డ్రైవర్లకు శాపంగా మారిన భారత న్యాయ సంహిత 104 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ డిపో ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ డ్రైవర్లకు ఉరితాడు లాంటి భారత న్యాయ సంహిత సెక్షన్ 104(2)ను రద్దు చేయాలని, రవాణా రంగాన్ని కాపాడాలని, డ్రైవర్లు అందరికీ రక్షణ కల్పించాలని డిమాండ్‌తో వరంగల్ 1 డిపో కార్మికులు బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు.

ఈకార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్. రామచందర్, వరంగల్-2 డిపో సెక్రటరీ వై.శ్రీనివాస్, రీజియన్ ట్రెజరర్ ఎస్.శ్రీనివాసులు, డిపో అధ్యక్ష కార్యదర్శులు జీవై.గిరి, బియు. చారి, డిపో కార్మికులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని ధర్నా



- కేయూ వైస్‌చాన్స్‌లర్ బిల్డింగ్ ముట్టడి... ఛాంబర్‌లో బైఠాయించి ధర్నా
- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూలో బిల్లులు చెల్లించడానికి లంచం డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను ఉద్యోగం నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్, ఏవీఎస్, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వీసీ బిల్డింగ్‌ను ముట్టడించి ఛాంబర్‌లో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు విద్యార్థులు ఫీజులరూపంలో చెల్లించిన డబ్బులను యూనివర్సిటీ అధికారి లంచం రూపంగా తీసుకోవడం సిగ్గు మాలిన చర్యఅని అన్నారు. యూనివర్సిటీ లో కోట్ల అవినీతి జరుగుతుందని, న్యాక్ పనుల్లో రూ.10 కోట్ల అవినీతి జరిగిందని వాటిపై ఛాన్సలర్ తమిళసై సౌందర్ రాజన్, సీఎం రేవంత్ రెడ్డి యూనివర్సిటీలో జరిగిన పనుల పై సిట్టింగ్ జడ్జి తో విచారణకు ఆదేశించాలనికోరారు. యూనివర్సిటీ లో లంచం తీసుకోవడం సిగ్గుచేటని, దుర్మార్గపు చర్య అని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని ఆయన వెనుక ఉన్న అసలు దొంగలను బయటకు తీయాలని వారుడిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూకబ్జాదారులు కూడా బయటకి తీయాలని హాస్టల్ ఆఫీసులో జరిగిన రూ.2 కోట్ల అవినీతిపై, సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన రూ.3 కోట్ల అవినీతి పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఇదే ఏఆర్.కృష్ణయ్య చేసిన రూ.3 కోట్ల అవినీతిపై వి.సి రమేష్ విచారణ కమిటీ వేసి దాన్ని మళ్ళీ నిలుపుదల చేసారని దానిని వేగవంతం చేయాలని కోరారు.

అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వీసీ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావు లను రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌లు స్పందించి వారిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి, జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏబీఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు మచ్చ పవన్‌కళ్యాణ్, బిసి విద్యార్థి సంఘం యూనివర్సిటీ అధ్యక్షుడు సుధగాని మధు, విద్యార్థి సంఘాల నాయకులు స్టాలిన్, మందా కార్తిక్, శర్వాణి, రోషిణి, జ్యోత్స్న పూజ, నాగార్జున, రాము తదితరులు పాల్గొన్నారు.

సీబీఐచే విచారణ జరిపించాలని ధర్నా

నయీంనగర్ : కాకతీయ యూనివర్శిటీలో జరుగుతున్న అక్రమాలపై సీబీఐచే ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేట్ ముందు నిరసన తెలిపారు.

శనివారం నిర్వహిం చిన నిరసనలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీస్ ఇంచార్జ్ రెహమాన్ మాట్లాడుతూ గతంలో కాకతీయ యూనివర్సి టీలో అధ్యాపక నియామక పోస్టుల్లో అనేక అక్రమాలు జరిగాయని, పీహెచ్‌డీ, అడ్మినిస్ట్రేషన్, మేస్ ఎగ్జామినేషన్ ఏఒక్కటి యూనివర్సిటీలో సక్రమంగా నిర్వహించలేదని ప్రతి అంశంలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తు తుంటే గత ప్రభుత్వం చోద్యం చూసిందని ఈ ప్రభుత్వమైనా వెంటనే చర్యలు తీసుకొని యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించి యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని వారి డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో అవినీతిపై విచారణ చేపట్టాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్, ఉపాధ్యక్షులు వేల్పులచరణ్‌యాదవ్,కుశాల్, నాయకులు జ్యోతిక, అమూల్య, అజార్, కు మార్, కుమార్, రమేష్, ఎస్ హేమంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మకుమారి స్వర్ణోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హన్మకొండ

చారిత్రక ప్రాశస్త్యం కలిగిన కలలకు కట్టడాలకు నిలయమైన సంస్కృతి సాంప్రదాయాలకు కేంద్రమైన తెలంగాణ రాష్ట్రంలో రెండవ రాజధానిగా అభివృద్ధి చెందుతున్న ఓరుగల్లు మహానగరంలో ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ తమ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని మొదలుపెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు హనుమకొండ హంటర్‌రోడ్ లోని డికన్వెన్షన్ హాల్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే వేడుకల్లో శనివారం మొదటి రోజు సెలబ్రేషన్స్ పాజిటివ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఫర్ ఎ న్యూ బిగినింగ్ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. ఇందులో రాజీయోగిని బ్రహ్మకుమారి సంతోష్, బ్రహ్మకుమారిస్ జాయింట్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్ బ్రహ్మకుమారి సుదేష్ ధీధీజి ,జాయింట్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్ సంతోష్ ధీధీజి బ్రహ్మకుమారిస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజయోగిని బ్రహ్మకుమారి సవిత, వరంగల్ సబ్ జోన్ నిర్వాహకురాలు, బ్రహ్మకుమారి శాంత, వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాజయోగిని సంతోష్ దీదీజి మాట్లాడుతూ బ్రహ్మకుమారి సంస్థ జూబ్లీ ప్లాటినం జూబ్లీ అన్ని కూడా పూర్తి చేసుకుని త్వరలో సెంటినరీ సెలబ్రేషన్స్ చేసుకోబోతుంది అని తెలియజేశారు. సంస్థ సిల్వర్ జూబ్లీ గోల్డెన్‌సావనీర్ బుక్ కూడా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ శాఖ నిర్వాహకులు, సీనియర్ డిఎం స్వరాజ్యకుమార్, ఆఫీసర్ మధురిమ, డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-ఐనవోలు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. శనివారం వనమాలకానిపర్తి, పెరుమాండ్ల గూడెంలో ప్రజా పాలన అభయా హస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్నిఏర్పాట్లు చేసివారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పాఠశాల వసతుల గురించి అడిగి తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు తీసుకొని వెళ్తామని తెలియజేస్తూ విద్యార్థి విద్యార్థినీలకు బుక్స్ పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసి, జెడ్పీటీసీ, స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో, ఏఈ, డీఈ, అంగన్‌వాడీ, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్స్, నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ తహశీల్దార్‌గా జగన్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల తహసీల్దారు గా జగన్మోహన్ రెడ్డి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ సురేష్‌కుమార్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నూతన తహసిల్దార్‌ను డిప్యూటీ తహసీల్దార్ సంగీత, ఆర్ఐ రవీందర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ పొనుగోటి సతీష్, చంద్రయ్య, పాండవుల చంద్రమౌళి, అశోక్‌లు కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం డిటిఎఫ్ క్యాలెండర్ ను డిఇఓ కార్యాలయం ముందు ఆవిష్కరించిన తర్వాత ఆయన మాట్లాడుతూ పర్యవేక్షణ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, విద్యకు రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులను కేటాయించాలని, ప్రతి పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ నియమించాలని ,పాఠశాల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ శ్రీనివాసరెడ్డి, అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు ఎం.గంగాధర్, డిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకుమార్, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.గోవిందరావు, కే.యాకయ్య, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుదర్శనం, మహబూబాబాద్ జిల్లా బాధ్యులు భాస్కర్, కే .కొమ్మయ్య, బి.జాన్, ఎస్కే. సర్దార్, బాలాజీ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రజా పాలన నిరంతర ప్రక్రియ అని ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని హౌజుబుజుర్గు, కామారం గ్రామాల్లో సర్పంచ్‌లు షేక్ రబీయా, బీ-హుస్సేన్, కోట స్వరూప, సిజీవ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పరకాల ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయా గ్రామాల్లో ప్ర జా పాలన లబ్ధిదారులకు ద రఖాస్తులు అందజేస్తున్న తీ రును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనం తరం ఎమ్మెల్యేగా గెలిచి మొ దటిసారిగా గ్రామాలకు వ చ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు. హౌజు బుజుర్గు గ్రామ ప్రజాపాలన సమావేశంలో స్థానిక సర్పంచ్ రబీయా బీ-హుస్సేన్ గ్రామ సమస్యలు వివరిస్తూ గ్రామానికి గత ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద 54 ఇండ్లు వచ్చాయని అందులో కొన్ని లబ్దిదారులు నిర్మించుకుంటున్నారని వారందరి కూడా ఇందిరమ్మ ఇండ్లలో బదలాయించి వారికీ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

ఈ విషయంపై ఎమ్మెల్యే రేవూరి స్పందిస్తూ అభయహస్తంలో ఆరు గ్యారంటీలో ఇందిరమ్మ ఇండ్లు ఒకపథకం ఉందని, అధికారులు సర్వేచేసి గుర్తించి జాబితా తయారు చేస్తారని అర్హులైన వారందరికీ తప్పక దశలవారీగా అన్ని పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ మాట్లాడుతూ కటాక్షాపూర్ పెద్ద చెరువు వందలఎకరాల్లో కబ్జాకు గురైందని సర్వే చేయించి చెరువును కాపాడాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలపై అధికారులను ఆదేశిస్తూ కటాక్షపూర్ చెరువు కబ్జా విషయంలో సంబంధిత అధికారికి సూచిస్తూ వెంటనే కటాక్ష పూర్ చెరువును సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. చెరువు శిఖం కబ్జాకు గురైతే ఉపేక్షించేది లేదని ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. అనంతరం హౌజుబుజుర్గు గ్రామంలో గుండేబొయిన నాగరాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కక్కేర్ల రాధిక రాజు, ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఓ రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు ఫ్యాక్స్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, సిఐ రవిరాజు, ఎస్సై ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అరుణ,ఉప సర్పంచ్ లావణ్య బాలకష్ణ, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

15లోపు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి

- ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రజాపాలన గ్రామసభల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తులను ఈనెల 15లోగా ఆన్లైన్లో డాటా ఎంట్రీ చేయాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మండలంలోని మైలారం గ్రామంలో శనివారం ప్రజాపాలన గ్రామ సభను ఆమె ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రజలవద్ద నుండి దరఖాస్తులు ఏ విధంగా స్వీకరిస్తున్నారో పరిశీ లించారు. దరఖాస్తు ఫారంలో సంపూర్ణమైన సమాచారంతో పూరించి ఇస్తున్నారా అని పరిశీలించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాల ఆన్లైన్ డేటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. ఆమె వెంట మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, ఏవో గంగజమున, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డులకు ఎంపిక

నవతెలంగాణ-ఐనవోలు



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో భాగంగా ఐనవోలు మండలం నుండి నలుగురు ఉపాధ్యాయినిలు భాష్యం శిరీష, ఎస్ఏ జెడ్పీహెచ్ఎస్ కొండపర్తి, జక్కం సురేఖ ఎస్జిటీ ఎంపీపీఎస్ కక్కిరాలపల్లి, ప్రతికంఠం ఉమాదేవి ఎస్జిటీ ఎంపీపీఎస్ ఉడుతగూడెం, ఎన్.సుమలత సిఆర్టి ఫిజికల్ సైన్స్ కేబీజీవి ఐనవోలు ఎంపికైనట్లు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనుముల రవీందర్,బాలోజు బ్రహ్మచారి తెలిపారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరుగుతుందని మండలంలోని ఉ పాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఎస్ఆర్ మల్లిక్ కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
ఆదివారం | జనవరి 07, 2024 | www.navatelangana.com

మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన ఉపసర్పంచ్



నవతెలంగాణ-జఫర్‌గడ్

పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూర్య (సీతక్క)ను శనివారం ములుగులో క్యాంప్ ఆఫీసులో మండలంలోని తీగారం ఉపసర్పంచ్ కలకోట అనిల్ కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టబోయిన గోపాల్, ఉపసర్పంచ్ కలకోట అనిల్ కుమార్, గోనే యాదగిరి, సింగపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. శనివారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయం ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అకాల మృతికి మండల సభ సంతాపం ప్రకటిస్తూ సభను వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపిడిఓ శ్రీధర్ స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశ్వసిని రెడ్డి కలిసిన రమేష్



నవతెలంగాణ-లింగాలఘనపురం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిని శనివారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నర్సింగ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు యెనగందుల భాస్కర్ ఉన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పాలకుర్తి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి పద్మ దంపతుల కుమారుడు నరేష్‌రెడ్డి అశ్వినిల వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆరూరి రమేష్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శనివారం హనుమకొండలో మయూరి గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకల్లో తొర్రూర్ పాలకుర్తి సొసైటీల చైర్మన్లు గోనే మైసిరెడ్డి, అశోక రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్. కొడకండ్ల జెడ్పీటీసీ సత్తమ్మ, రాయపర్తి మండలాధ్యక్షుడు నరసింహ నాయక్, కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, మాజీ ఎంపీపీ బర్రె ఎల్లయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి మాజీ అధ్యక్షులు, దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్ట్, టై, బ్యాడ్జీల బహుకరణ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తీగారం గ్రామంలోని యూపీఎస్‌సీ పాఠశాల విద్యార్థులకు జెడ్‌పిఎస్ తిమ్మంపేట పిజిహెచ్ఎం ఇనుగాల ఇంద్రసేనారెడ్డి సుమారు 110 మంది విద్యార్థులకు బెల్ట్, టై, బ్యాడ్జీలను అందజేశారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్ర పంచంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు సరైన ఆదరణ అవసరమని, కార్పొరేట్ రంగంతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఎల్మకంటి నాగరాజు, హెడ్మాస్టర్ శ్రీనివాస్, టీచర్స్ జయప్రకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ అంగడికి వేలం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం వీరాచల జీడికంటి రామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో ప్రతీ శనివారం నిర్వహించే అంగడి(సంత)కు ఈనెల 12న ఈ టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలం పాట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఈఓ శేషు భారతి శనివారం ప్రకటనలో తెలిపారు. టెండర్‌లో పాల్గొనే వారు ఈ నెల8 నుంచి 11 వరకు టెండర్ షెడ్యూలు ఫారంకు 3000 రూపాయలు వెచ్చించి దేవస్థానం కార్యాలయం జీడికల్ తీసుకోవాలని, 3లక్షల రూపాయల ధరావత్తు సొమ్మును శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం పేరుతో డిడి తీయాలని కోరారు. ఈ టెండర్, సీల్డ్ టెండర బహిరంగ వేలం పాటలో పాల్గొను వారు 13,11,111 రూపాయలు హెచ్చుపై ఉండాలని కోరారు. ఈ నెల12న జిల్లా కలెక్టర్ కార్యాలయం12 గంటలకు వేలం ఉంటుందని తెలిపారు.

పాఠశాలలో గ్రీన్ కలర్స్ ప్రోగ్రాం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పడమటికేశవపూర్ పాఠశాలలో శనివారం గ్రీన్ కలర్స్ ప్రోగ్రాంను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు డి.రజిత జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ శనివారం పాఠశాలలో పిల్లల్లో సృజనాత్మకను పెంచేందుకు ప్రోగ్రాంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పిల్లలకు ఆకుపచ్చ రంగు ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్, శ్రీదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన



నవతెలంగాణ-తరిగొప్పుల

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బిరెడ్డి జార్జి రెడ్డి అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల ప్రజాపాలన గ్రామసభలో భాగంగా మండల పరిధిలోని మరియాపురం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం గ్రామసభ ముగింపు రోజు అధికారులను సర్పంచ్ జార్జిరెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధి కారులు, మండల ధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జీ మేకల శ్రీకాంత్ తండ్రి మేకల కొమురయ్య, అదేవిధంగా గుర్రపు రాజమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ కడియం కావ్య నజీర్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, బానోత్ రాజేష్ నాయక్, బాలరాజు, ఐలోని రాజు, ఎల్మకంటి నాగరాజు, శివ,ఎండీ హఫీజ్, చక్కని అశోక్, విజయ్, సంపత్, రజనీ కుమార్, శ్రీనివాస్, రాజు, వెంకట్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ ఆర్థిక సహాయం



బీఆర్ఎస్ జిల్లా నాయకులు, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గుర్రపు రాజమ్మ నిరుపేద కుటుంబం కాగా, అదనంగా 50కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు జీవం పోయాలి

చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలి
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

దేశంలోనే గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉందని, క్రీడలను నిర్లక్ష్యం చేయరాదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని నారాబోయిన గూడెంలో శనివారం సేవలాల్‌సేన ఆధ్వర్యంలో ఆర్.వెంకట్ రెడ్డి సహకారంతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించి క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడారు. అనంతరం సేవాలాల్ సేన మండలాధ్యక్షుడు కునుసోత్ ప్రవీణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో క్రీడలకు మంచి గుర్తింపు ఉందన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల అండదండలతో అందరి సహకారంతో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, సహకరించిన ప్రజలందరికీ అండగా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎవరికి ఏ సమస్యలు ఉన్నా నేరుగా తన వద్దకు రావచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల ప్రధాన



కార్యదర్శి బైరు భార్గవ్, నాయకులు చిక్కుడు ప్రభాకర్, కోలా వేణు, సమ్మయ్య, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ గుగ్గిళ్ళ ఆదినారాయణ, యూత్ మండలాధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గాదెపాక భాస్కర్, వావిలాల మాజీ సర్పంచ్ సూదగాని రవి, మాజీ ప్రధానోపాధ్యాయులు దొంగరి సోమయ్య, రాష్ట్ర గిరిజన నాయకులుమాలోత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూంల పేరుతో నిధులు వృథా

- ప్రజల కోసమా..? పశువుల కోసమా..?
- ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపం
- అసంపూర్తి ఇళ్లకు విద్యుత్ మీటర్ల ఏర్పాటు
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో గత పాలకులు నిధులను దుర్వినియోగం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆరోపించారు. మండలంలోని నారాబోయిన గూడెంలో గత పాలకులు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పేద ప్రజల కోసం నిర్మించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లేదని, ఇండ్లు పూర్తికాకముందే కరెంటు మీటర్లు బిగించారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యాంగ వ్యవహరించారని, అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించింది ప్రజల కోసమా..? పశువుల కోసమా..? అని ప్రశ్నించారు. ఇళ్లను పూర్తి చేయకుండానే అసంపూర్తిగా మిగిల్చారని, గేదెలకు, పశువులకు ఉపయోగపడుతున్నాయన్నారు. ఐదు సంవత్సరాలుగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయలేదని తెలిపారు. పై కప్పుకు పేపర్ కనిపిస్తుందని, ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. పేదల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఇండ్లను పూర్తి చేసిఅర్హులైన లబ్ధిదారులకు కేటాయించలేదని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలపై ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించి, పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచ్ సూదగాని రవి, మాజీ ప్రధానోపాధ్యాయులు దొంగరి సోమయ్య, నాయకులు కోలా వేణు, చిక్కుడు ప్రభాకర్, సమ్మయ్య ఆదినారాయణ, భాస్కర్, గడ్డం యాకసోమయ్య, హరి లాల్ నాయక్ పాల్గొన్నారు.

పాఠశాల క్రీడా మైదానం కొరకు స్థలం కేటాయింపు : తహసీల్దార్ సృజన్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయానికి ప్రభుత్వం 210 సర్వే నంబర్లలో గల 18 గుంటల స్థలాన్ని ఆ పాఠశాలకు క్రీడా మైదానం కోసం స్థలం కేటాయించినట్లు స్థానిక తహశీల్దార్ సృజన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను తహసీల్దార్ సృజన్ కార్యాలయ సిబ్బంది వెళ్లి పరిశీలించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ రెండు రోజుల క్రితం పాఠశాలను సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా మైదానం లేదని దాంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నట్లు ఆమెకు తెలిపారు. పాఠశాల ముందు 18 గుంటల స్థలం గతంలో పాఠశాలకి కేటాయించినప్పటికీ స్థలాన్ని ఇంకా పాఠశాలకు గతంలో ఉన్న తహసీల్దార్లు అప్పగించ లేదని, అదనపు కలెక్టర్ వెంటనే స్థలాన్ని పాఠశాలకు కేటాయించాలని ప్రస్తుత తహసీల్దార్ సృజన్‌కు తెలిపారు.సూచనలమేరకు పాఠశాలను పరిశీలించి ఆ పక్కనే ఉన్న పద్దెనిమిది గంటల స్థలాన్ని పాఠశాలకు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులను హెచ్ఎంకు అందజేశారు.దీంతోపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, టీచర్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.

మాది గడీల పాలన కాదు గల్లీ బిడ్డల పాలన

- ప్రజాపాలనలో తీసుకున్న ప్రతీ దరఖాస్తు ఎంట్రీ చేస్తారు
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం
- మంత్రి డాక్టర్ దనసరి అనసూయ



నవతెలంగాణ-ములుగు

మాది గడీల పాలన కాదు... గల్లీ బిడ్డల పాలన... ప్రజాపాలనలో తీసుకున్న ప్రతీ దరఖాస్తు డేటా ఎంట్రీ చేస్తారనీ, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం మంత్రి సీతక్క అన్నారు. శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ మా ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి భయపడి మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. అధికారం లేకుండా బీఆర్ఎస్ నాయకులు బతకలేకపోతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఫ్యూడల్ పార్టీ ఏకకాలంలో రుణమాఫీ అన్నారు..? ఏమైంది..? అని ప్రశ్నించారు. పదేండ్లు దోచుకున్న దోపిడీ దొంగలు, 420 బీఆర్ఎస్‌నే ప్రజలే ఓడగొట్టారని, ప్రజాస్వామికంగా మేం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కూల్చేస్తాం, పేలుస్తాం అంటున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు అప్పు చేస్తే తెలంగాణ ఎందుకు సిగ్గు పడాలని అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఎఎస్, ఐటిడిఎ పిఓ అంకిత్ ఐఎఎస్, అడిషనల్ కలెక్టర్‌శ్రీజ ఐఎఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్, డిఎస్పీ రవీందర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతుల పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారం చేరుకునే రహదారులను శనివారం పరిశీలించారు. గోవిందరావుపేట మండలం పస్రా గ్రామ సమీపంలోని గుండ్లవాగు వంతెనను మంత్రి పరిశీలించారు. అనంతరం పసర దయ్యాల వాగు సమీపంలో వర్షాల వల్ల దెబ్బ తిన్న పస్రా-మేడారం రహదారిని పరిశీలించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు రహదారుల విషయంలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. జాతర పనుల విషయంలో ఎవరూ పని చేయక పోయినా, పనుల విషయంలో నాణ్యత లోపించిన అధికారులను ఇంటికి పంపించడమే జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం వెంగలపూర్, ఎలుబాక సమీపంలోని పార్కింగ్ స్థలాలను జంపన్న వాగు, ఉరట్టం వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో జంపన్న వాగు కోతకు గురవ్వడం వల్ల ఉరట్టం గ్రామానికి ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంటుందని కరకట్ట నిర్మించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్, ఆర్డిఓ కే.సత్యపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కను సన్మానించిన ఆశా వర్కర్స్

వెంకటాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్కను ఆశా వర్కర్స్ ఆశా యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. అనంతరం ఆశాల సమస్యలు పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి మాట్లాడుతూ గత ప్రభుత్వం వేతనాలు అమలు చేయకుండా ఆశాలను శ్రమ దోపిడీకి గురి చేసిందన్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఎన్నికల ముందు హామీలు ఇచ్చినట్లుగా ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే హెల్త్ కార్డులు, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు.మంత్రి స్పందిస్తూ ఆశాల న్యాయమైన సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, శోభ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్



నవతెలంగాణ-ములుగు

జిల్లాలో గల సంక్షేమ హాస్టల్ నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు రవితేజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుగులోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో, కస్తూర్బా గాంధీ హా స్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, జైల్లో ఉన్న ఖైదీల కన్న హీనంగా హాస్టల్ విద్యార్థులకు బతుకులు మారాయన్నారు. అలాగే మెనూ ప్రకారం హాస్టల్లో విద్యార్థులకు భోజనం అమలు చేయడం లేదన్నారు. స్థానికంగా ఉండని వార్డెన్లపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, సింహాద్రి, వినేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజపేట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మండలంలోని రాజుపేట, కత్తిగూడెం, బ్రహ్మణపల్లి, ధోమెడ, రమనక్కపేట, అకినేపల్లి మల్లారం వంటి గ్రామాలకు దూరంగా ఉండడం వల్ల విద్యా వ్యయ ప్రయాసల కోర్చి చదువుకోవడం కష్టంగా మారిందన్నారు. రాజపేట కేంద్రంగా చుట్టుపక్కల ఉన్న 20 గ్రామాల ప్రజలు, విద్యార్థులు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను వినియోగించుకోలేక పోతున్నారని, తక్షణమే విద్యార్థుల చదువులకు అంతరాయం లేకుండా రాజుపేటలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని రవి డిమాండ్ చేశారు.



వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులకు మేలు

- జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో ఉన్నటువంటి ఏడు పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ వృత్తి విద్యా కోర్సులలో 1650 మంది విద్యార్థులు వివిధ కోర్సులలో ప్రవేశం పొంది వృత్తి విద్యలో నైపుణ్యం సాధిస్తున్నట్లుగా తెలిపారు. విద్యార్థుల్లో దాగినటువంటి వృత్తిపరమైనటువంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి, భవిష్యత్తులో వారు ఏదైనా ఒక వృత్తిలో స్థిరపడటానికి ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాల, జవహర్ నగర్ ఆదర్శ పాఠశాల, చల్వాయి ఆదర్శ పాఠశాల, ఏటూరునాగారం ఉన్నత పాఠశాల, వెంకటాపురం ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఏటూరునాగారం, బండారుపల్లి గురుకుల పాఠశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బ్యూటీ అండ్ వెల్నెస్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్, హెల్త్ కేర్ అండ్ ప్లంబింగ్, డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వృత్తి విద్య తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలి
వృత్తివిద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

ఈ వృత్తి విద్యా కోర్సులు 9,10,11,12 తరగతుల విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని, ఆయా పాఠశాలల వృత్తి విద్యా బోధకులు సిలబస్‌ను అనుసరించి బోధనను సకాలంలో పూర్తిచేసి విద్యార్థులను ఆయా రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం పై ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రయోగపూర్వకంగా అనుభవం కలిగించాలని వృత్తివిద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. వార్షిక పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు సంబంధిత వృత్తి విద్య బోధకులు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

- ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా ప్రతినిధుల పదవీకాలంలో సహకరించిన అధికారులకు సిబ్బందికి అందరికి కృతజ్ఞతలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంతకాలం తమతో స్నేహపూర్వక వాతావరణంలో కలిసి పని చేసిన అధికారులకు సిబ్బందికి అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నేటి సర్వసభ్య సమావేశంలో తొలుత ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సభ నిర్వహణకు హాజరైన ప్రజాప్రతినిధుల అందరికీ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాసరెడ్డిని సభను ప్రారంభించాల్సిందిగా కోరారు. సమావేశంలో తొలుత వ్యవసాయ శాఖ సమీక్షలు వ్యవసాయ అధికారి కే.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు యాసంగి 2023-24 సంవత్సరానికిగాను పెట్టుబడి సహాయం క్రింద 2126 మంది రైతులకు 79,35,000 రూపాయలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం 6490 రైతులకు 6,58,20,000/- వారి వారి ఖాతాలో జమకావడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యాశాఖ సమీక్షలో మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికిగాను బాలురు 1116 మంది బాలికలు 1174 మొత్తం మీద 2290 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో లబ్ధి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి, చాపల ఉమాదేవి, గోపిదాసు ఏడుకొండలు, లావుడియా రామచందర్ కో ఆప్షన్ మెంబర్ ఎండి బాబర్, డిప్యూటీ తహసీల్దార్ మమత, సిడిపిఓ మల్లేశ్వరి, డాక్టర్ మధు, ఇతర ఇంజనీరింగ్, ఆబ్కారి శాఖల ఏఈలు పాల్గొన్నారు.



బాలవికాస సంస్థ సేవలు అభినందనీయం

- మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర



నవతెలంగాణ-మరిపెడ

బాలవికాస సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర అన్నారు. మరిపెడ మండల కోఆర్డినేటర్ ఉపేంద్ర మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకి ప్రతీ సంవత్సరం మహిళల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కొత్త బట్టలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహా కోఆర్డినేటర్స్ జుజూరి ఉపేంద్ర, డోనికేన ఉపేంద్ర, బాల వికాస ఉమెన్ కో ఆర్డినేటర్ సరళ, అమూల్య, సూర్య తేజా ఫెర్టిలైజర్ ఏజెన్సీస్ ప్రొఫెసర్ ఉప్పల కృష్ణమూర్తి, మహాలక్ష్మి దంపతులు, దంతాలపల్లి కోఆర్డినేటర్ కందుకూరి సుకన్య, మార్గం శోభ, తొర్రూర్ మండల కోఆర్డినేటర్ కె.రమా, వర్ధన్నపేట మండల కోఆర్డినేటర్ రాణి, కోరుకొండ శ్రీదేవి, కందుకూరి వరలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామీణ ఐక్యతకు క్రీడలు దోహదం

- కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు అంజయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామాల ప్రజల మధ్య ఐక్యతకు కుల మతాలకతీతంగా క్రీడలు దోహదపడతాయని కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు ఘనపురం అంజయ్య అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో జమాండ్లపల్లి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీల్లో క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. గ్రామాలలో ఇలాంటి పోటీలు జరపడం ఆనందంగా ఉందని, క్రీడలు శారీరక దృఢత్వం పెంపొందిస్తాయని క్రీడలలో గెలుపు ఓటమి సహజమన్నారు. ఈ కార్యక్రమంలో జమాండ్లపల్లి బీఆర్ఎస్ నాయకులు కుక్కమూడి వెంకన్న, నిర్వాహకులు పిట్టల నవీన్, రాజేష్, నరేష్‌లతో పాటు ఇరుజట్ల క్రీడాకారులు మోడం ఎల్లయ్య, గోనె సోమన్న, అంబాల ప్రశాంత్, ప్రవీణ్, సందీప్, శివరాజ్, శ్రీధర్, సతీష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ శనివారం కల్లుగీతా కార్మిక సంఘం నూతన క్యాలెండర్‌ను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, గీత కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాయి పాపన్న జీవన చిత్రాలను, గీత వృత్తిని ప్రతిబింబించే విధంగా కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ రూపొందించడం చాలా బాగుందన్నారు. గీతా కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని గీత కార్మిక సంఘం తరపున స్థల పరిశీలనకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుదే వెంకన్న, బొమ్మెర శ్రీకాంత్, కేసముద్రం మండలాధ్యక్షులు బబ్బురి ఉప్పలయ్య, పెదగూడూరు మండలాధ్యక్షులు పానుగంటి వీరస్వామి, నెల్లికుదురు మండలాధ్యక్షులు గొల్లపెల్లి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్, సంఘం నాయకులు గంధం వెంకన్న, గంధసరి స్వామి, సోషల్ మీడియా సభ్యులు దోమటి సోమయ్య, జిల్లా, కేజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ హామీలను నెరవేర్చాలి : టీపీటీఎఫ్



నవతెలంగాణ-గంగారం/కొత్తగూడ

ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేస్తామని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లెల సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఓటాయి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమాదేవి టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామర్థ్యాలు లేవనే దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద చేస్తున్న దాడికి అడ్డుకట్ట వేయాలని, ఉపాధ్యాయులు విద్యా రంగ గౌరవాన్ని పెంచే కార్యక్రమాలను రూపొందించాలన్నారు. ప్రతీ గూడెం, తండా, గ్రామంలో బడి ఉండాలని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, ఈ నిర్ణయాన్ని తూచా తప్పకుండా ఆచరణలో పెట్టాలన్నారు. వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవోనెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, రేనేశ్వర్, యాదగిరి, రమేష్, కోటేశ్వర్, ప్రభాకర్, మదన్, సాంబయ్య, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిపిటిఎఫ్ మండల శాఖ ఆధర్యంలో మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ గంధంపల్లి పాఠశాలలో టిపిటిఎఫ్ కాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మీరా, శ్రీనివాస్ రెడ్డి, ఉపలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీజ ఎంపిక



నవతెలంగాణ-ఇనుగుర్తి

జనగామ జిల్లాలోని ధర్మ కంచ హై స్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి అండర్-14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఎస్‌జిఎఫ్ కబడ్డీ సెలక్షన్ టోర్నమెంట్లో ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం హై స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దర్శనం శ్రీజ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ నెల 16,17,18 తేదీలలో జనగామలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైన శ్రీజను హెడ్మాస్టర్ సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం రవీందర్, రమేష్, సత్యనారాయణ, కుమారస్వామి, విజయ్ కుమార్, సోమయ్య, నరేష్, రామ్‌దాస్, ఆఫీస్ సబార్డినేట్ తపన్ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. శ్రీజఎంపికకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయుడు జి.బిక్షపతిని హెడ్మాస్టర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

అవయవ దానం-అత్యున్నతమైన దానం

- డాక్టర్ పరికిపండ్ల అశోక్



నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని దానాల్లోకెల్లా అవయవ దానం అత్యున్నతమైనదని, ప్రతీ ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని హస్తినాపూరి కాలనీలో తెలంగాణ నేత్ర శరీర అవయవదాతుల సంఘం జిల్లా అధ్యక్షులు పరకాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అవయవదాన కార్యక్రమంలో అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో 12లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, బీసీ పొలిటికల్ ఫ్రంట్ వ్యవస్థాపకులు కొండ బత్తుల యాదగిరి, వారిశ్ వినోద కలిసి అవయవ దాన అంగీకార పత్రం డాక్టర్ అశోక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, మాజీ కౌన్సిలర్ జన్నాయి కోడె శోభారాణి, హస్తినాపురి కాలనీవాసులుతదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఆశోక్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

జేఎన్‌టీయూ యూనివర్సిటీలో జరిగిన 12వ కాన్వకేషన్‌లో పలువురు పీహెచ్‌డీ పట్టాలు అందుకున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న నల్లగొండ అశోక్ ఇస్రో చెర్మన్ శ్రీధర పనికర్ సోమనాథ్, జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. అశోక్ కేసముద్రం గ్రామీణ ప్రాంత రైతు కుటుంబంలో జన్మించి బీపీఈడీ దోమలగూడాలో, ఎంపీఈడీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. చదుకునే రోజుల్లో బాస్కెట్‌బాల్ నేషనల్ ప్లేయర్‌గా 3సార్లు సౌత్ జోన్ నేషనల్, కేయూలో సౌత్ జోన్ టీం కెప్టెన్‌గా వ్యవహరించారు. అశోక్ మాట్లాడుతూ తన శిక్షణలో కనీసం ఒక్కరినైనా నేషనల్ ప్లేయర్‌గా తయారు చేయగలిగితే తన పొందిన పట్టాకు పూర్తి న్యాయం జరిగినట్లు అన్నారు. ఈ సంతోషంలో తన తల్లి తండ్రి లేకపోవడం నాకు తీరని లోటన్నారు. పలువురు యూనివర్సిటీ ప్రొఫెసర్స్ అశోక్‌కు అభినందనలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- విద్యుత్ శాఖ పట్టణ ఏఈ నవ్య శ్రీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాకలో ఉన్న 11కెవి ఫీడర్ లైన్‌లో ఉన్న కాలనీలకు ప్రాంతాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ నవ్యశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలో చెట్లు బగా పెరిగి విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని ఆ కొమ్మలను తొలగించుటకు గాను విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలో పట్టణంలోని పత్తిపాక రామ మందిరం కురవి గేటు రెడ్డి బజార్, పులి గోపాల్‌రెడ్డినగర్ కాలనీలో ఉంటాయని తెలిపారు. ఆయా కాలనీలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

ముగిసిన ప్రజాపాలన





నవతెలంగాణ-మరిపెడ

గత నెల 28 నుండి జనవరి 6 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయహస్తం గ్రామసభలు విజయవంతంగా ముగిశాయి. శనివారం మరిపెడ మండలంలోని బావోజి గూడెం, నిలుకుర్తి, గ్రామాలలో ప్రజాపరిపాలన గ్రామసభలు జరగగా, నిలుకుర్తిలో గ్రామ సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు, అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అభయహస్తం ప్రజా పరిపాలన దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.రెండు ప్రాంతాల్లో వేర్వేరుగా జరిగిన ఈ గ్రామసభలకు తాహాసిల్దార్ డి.సైదులు, ఎంపీఓ పూర్ణ చందర్ రెడ్డి, టీం కోఆర్డినేటర్‌గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ మహేష్, వెలుగు ఏపీఎం రాములు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, మౌనిక, సృజన, రాము,నరేష్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరిపెడ 44 గ్రామాల్లో 5024 దరఖాస్తులు

మండలంలో ప్రజాపాలన అభయహస్తం గ్రామసభలు విజయంతంగా ముగిసినట్లు ఎంపీడీవో ధన్‌సింగ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 44 గ్రామాల్లో 15,529 ఇండ్లు ఉండగా తెల్లరేషన్ కార్డు కొరకు సుమారు 17,474 మంది దరఖాస్తులు పెట్టుకున్నట్లు తెలిపారు. జనరల్ దరఖాస్తులు 5023 వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తులు ప్రజాపాలన, అభయహస్తం ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

పాలకుర్తి నియోజకవర్గంలో 1,09,061 దరఖాస్తులు

పాలకుర్తి : ప్రజాపాలనలో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజల నుండి 1,09,061 దరఖాస్తులు వచ్చాయని పాలకుర్తి నియోజకవర్గం ప్రత్యేక అధికారి, జనగామ జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని6 మండలాల్లో 95,527 ప్రజాపాలన దరఖాస్తులు, 13,534 ఇతర దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పాలకుర్తి మండలంలో 19,623 దరఖాస్తులు, 2019 ఇతర దరఖాస్తులు, దేవరుప్పుల మండలంలో 13,218, ఇతర దరఖాస్తులు 3,412, కొడకండ్ల మండలంలో 10,076, ఇతర దరఖాస్తులు1,796, పెద్దవంగర మండలంలో 9,474, ఇతర దరఖాస్తులు 2486, రాయపర్తి మండలంలో 17,729, ఇతర దరఖాస్తులు 3,821, తొర్రూరురూరల్ 19,230, తొర్రూర్ మున్సిపాలిటీలో 6,377 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 12 వరకు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించేందుకు నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలానికి రెండు నుండి మూడు బృందాలుగా ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు.

ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం : మండలంలోని కాంచనపల్లి గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలో ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పాయం రమేష్ ఇంటి వద్ద కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖ్య నాయకులను కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే దృష్టికి కిష్టాపురం వార్డు మెంబర్ పర్షిక రాజు కోయగూడెం కిష్టాపురం వెళ్లే రహదారి పెద్ద వాగుకి బ్రిడ్జి కావాలని, వర్షాకాలం వాగు వచ్చినప్పుడు మూడు గ్రామ పంచాయతీలకి సంబంధాలు తెగిపోతున్నాయని, ఆ మూడు గ్రామాల గ్రామ పంచాయతీలు బ్రిడ్జి కావాలని కోరారు. అదే విధంగా కిష్టాపురం నుండి మామిడ గుండాల వెళ్లే రహదారి టూ వీలర్ కూడా పోయే పరిస్థితి కూడా లేదు కాబట్టి ఆ రోడ్డు కూడా కావాలని కిష్టాపురం మామిడి గుండాల రైతులు ప్రజలు రోడ్డు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్జయ్య, సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సనప సోమేష్, సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఇమ్మానియల్, ఎంఎండీవో సత్యనారాయణ రెడ్డి, మండలాధ్యక్షుడు ముసలయ్య, భూక్యా ప్రవీణ్, బానోత్ రాము నాయక్, వేంకటపతి, భాస్కర్, రాసమల్ల నాగేశ్వర్ రావు, భద్రయ్య, వేల్పుల శ్రీను, భూక్యా కిషన్ నాయక్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు మేలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలతో పేదలకు ప్రయోజనం చేకూరనుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కర్కాల గ్రామంలో ప్రజా పాలన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అధికారులు స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం కర్కాల, హరిపిరాల ప్రాథమిక పాఠశాలలో సందర్శించి విద్యార్థుల పురోగతిపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఆధారంగా అర్హులైన వారిని ఆయా సంక్షేమ పథకాల లబ్ధికి ఎంపిక చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం దోహదపడిందన్నారు. పథకాల ఎంపిక విషయంలో అధికారులు లంచాలు ఆశిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ 6 గ్యారంటీల పథకాలలో ఎక్కడ అవినీతి, లంచాలకు తావు లేదన్నారు. సీఎం రేవంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రజాపాలన సాగుతుందన్నారు. పదేళ్ల గడీల పాలన అంతమై రాష్ట్రంలో ప్రజాపాలన ఆరంభమైందన్నారు. 6 పథకాలకు అర్హులైన వారే దరఖాస్తు చేసుకోవాలని, 7వతేదీ నుండి తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో రాగి జావా తాగేందుకు ప్లేట్లు, గ్లాసులు లేకపోవడంతో స్పందించిన కాంగ్రెస్ నాయకులు వాటిని ఎమ్మెల్యే చేతుల మీదగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి సర్పంచ్ సేగ్యం సురేఖ సురేందర్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య, మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ సర్పంచ్ ఎర్ర మల్లారెడ్డి,నాయకులు చెవిటి సధాకర్, రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, హరీష్ రెడ్డి, సమ్మిరెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం 'నవతెలంగాణ' దినపత్రిక





నవతెలంగాణ-గార్ల

అణగారిన వర్గాల ప్రజలు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సబ్బండ వర్గాల ప్రజలకు అనుదినం జనస్వరంగా నవతెలంగాణ దినపత్రిక నిలుస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగారి రాములు అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మండలంలోని పినిరెడ్డిగూడెం గూడెం గ్రామంలో శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. నిరంతరం పేదల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, కార్మికులు, ఉద్యోగుల హక్కులను గుర్తు చేస్తూ వారికి అండగా ఉంటుందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, అండగా నిలుస్తూ ప్రభుత్వానికి బాధ్యతను గుర్తు చేస్తూ పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక అనిఅన్నారు. అనంతరం మండల రిపోర్టర్ వెంకటరమణ మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్‌కు ప్రకటనలు ఇచ్చి సహకరించిన ప్రకటనకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, కందునూరి కవిత, మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, బాబు, బాబు, ఉపసర్పంచ్‌లు ఎల్లయ్య, బి.లోకేశ్వరావు, ప్రజా సంఘాల నాయకులు వి.కొండయ్య సీతారాం, ప్రణయ్, రణధీర్, వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు బి.నాగేశ్వరరావు, రాజశేఖర్, యాకూబ్ పాషా, లెనిన్, డోర్నకల్ మాజీ రిపోర్టర్ బి.వీరాస్వామి, ఆర్ ఎంపి వైద్యులు కె.కొండయ్య తదితరులు ఉన్నారు.

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

గూడూరు : నవతెలంగాణ క్యాలెండర్‌ను పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆవిష్కరించారు. మహబూబాబాద్ నియోజకవర్గం క్యాలెండర్ ప్రత్యేకంగా ముద్రించి మంత్రి చేతుల మీదుగా ములుగు జిల్లా క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గూడూరు నవతెలంగాణ రిపోర్టర్ అబ్బు మహేందర్ రెడ్డి, గూడూరు యూత్ నాయకులు బుడిగె సతీష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

జాతర పనులు జనవరి చివరిలోపు పూర్తి చేయాలి : మంత్రి సీతక్క



నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం మహా జాతర అభివృద్ధి పనులు జనవరి చివరిలోగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క సారమ్మ దేవతలను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు పనులు పూర్తి చేయాలని శాఖ అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి సీతక్క పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ నూతన ప్రభుత్వం ఆసియాలోనే అతిపెద్ద గిరిజన మహా జాతరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందని, ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించిందని అదనంగా నిధుల కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని వాటిని చెల్లించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ జాతరను అత్యంత అంగరంగ వైభవంగా జరపాలని జాతర విశిష్టతను ప్రపంచం నలుమూలల తెలియజేయాలన్నారు. మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఇటీవల రాష్ట్రపతిని కూడా జాతీయ హోదా కల్పించాలని కోరడం జరిగిందని ఈసారి జాతీయ హోదా కల్పించడం జరుగుతుందని ఆశిస్తున్నానని సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ లభిస్తే దేశవ్యాప్తంగా జాతరకు మరింత ఆదరణ లభిస్తుందని ఇప్పటికే చాలామంది జాతర జరిగే ప్రధాన నాలుగు రోజులలోనే అమ్మవార్లను దర్శించుకోవాలని చూస్తూ ఉంటారు కానీ సమాచార లోపం వల్ల భక్తులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా కూడా జాతర జరిగే ప్రధాన నాలుగు తేదీలను అందరికీ తెలియజేసే విధంగా విస్తృత ప్రకారం చేయాలని కోరారు. అధికారులు సూచిక బోర్డులను ఏర్పాట్లు చేయాలన్నారు. దేశంలో ఎక్కడ లేనటువంటి విధంగా ఫ్రీగా దేవతలను దర్శనం చేసుకునే అవకాశం కేవలం మేడారంలోనే ఉంటుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు జాతర సమయంలో అనేక వ్యర్థాలను ఇష్టం వచ్చిన రీతిలో పరేస్తున్నారు కానీ జాతర అనంతరం సమీప గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి జాతరకు వచ్చే భక్తులు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని ప్లాస్టిక్, సీసాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఒక చోట పడేయాలని భక్తులకు సూచించారు.మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో జాతర సంబంధించిన పనులు జనవరి నెల చివరిలోపు పూర్తిచేయాలని పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే పనులు చేయని అధికారులను ఇంటికి పంపించడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మేడారం మ్యూజియం జాతర వరకు సుందరికరించాలి

ములుగు : గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి అలాగే సమ్మక్క సారలమ్మ దేవతల జీవిత చరిత్ర తెలియజేయడంలో మ్యూజియం కీలక పోషిస్తుందని మంత్రి తెలిపారు. శనివారం మేడారంలోని ట్రైబల్ మ్యూజియాన్ని మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర సమయంలో ఎక్కువ మంది భక్తులు వస్తు ఉంటారు వారిలో చాలా మంది మ్యూజియం చూడటానికి వస్తారు కాబట్టి మ్యూజియం సుందరీకరణ పనులు వెంటనే ప్రారంభించాలని మంత్రి సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం విఐపి, వివిఐపిలు వచ్చే రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసీబస్ స్టాండ్ ఏర్పాటు పనులను కూడా పరిశీలించారు. మేడారంలోని హరిత హోటల్ వర్షాల కారణంగా వచ్చిన వరదల ప్రభావ వల్ల పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిని మంత్రి పరిశీలించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మరమ్మతులకు ప్రభుత్వం 85 లక్షల రూపాయలు మంజూరు చేసిందని సంబంధిత కాంట్రాక్టర్ వెంటనే పనులను ప్రారంభించి జాతర సమయంలో అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్, ఓస్డి అశోక్ కుమార్, ఏఎస్పీ శిరిశెట్టి సంకిర్త్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వానికి మీడియా వారిధిగా పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలో సమాచార శాఖ (ప్రెస్ భవనం)కి మంత్రి సీతక్క శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ మీడియా ప్రతినిధులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా పనిచేయాలని కోరారు.జర్నలిస్టులు ఐక్యతతో వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పిట్టల మధుసూదన్, టియుడబ్లుజే జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి పెంచాలి : డీఈవో

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థులలో పరిశోధన ఆసక్తి పెంచడానికి జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి పరీక్ష ఎంతో దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక అధ్యయనంలో నిర్వహించే చెకుముకి వాల్ పోస్టర్‌ను డీఈఓ ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించు కోవటానికి ఉన్నత పాఠశాల విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ప్రతీ సంవత్సరం చెకుముకి పరీక్షను నిర్వహించడం హర్షనీయమన్నారు. జిల్లాలోని ప్రతీ పాఠశాల నుంచి 8,9,10 తరగతులకు చెకుముకి పరీక్ష నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్, కోశాధికారి సాహితీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రతాపని మంగపతి రావు, టీవీ రామ నరసయ్యఎలమందల కృష్ణ ప్రసాద్, చెకుముకి కన్వీనర్స్ వెంపటి విజయరాజ్, లింగాల ప్రవీణ్, మీడియా సెల్ కన్వీనర్ చొప్పరి శ్రీనివాస్, బండి నరేందర్ రెడ్డి, తెలుకుంట్ల సునీత, రాధారపు సునీత, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిరిజన యువతి ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- మృతికి ప్రియుడే కారణమంటున్న బంధువులు

నవతెలంగాణ-మరిపెడ

బావిలో పడి ఓ గిరిజన యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రితండ గ్రామ పంచాయతీ పరిధిలోని వ్యవసాయ బావిలో శనివారం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం మండలంలోని మూలమర్రితండ గ్రామ పంచాయతీ పరిధిలోని తోప్లాతండాకు చెందిన బానోతు శ్రీను, చిలుకమ్మ (లేటు) దంపతుల చిన్న కుమార్తె బానోతు చామంతి (21) ఈ నెల 1వ తారీఖున సినిమాకని ఇంట్లో తండ్రికి చెప్పి తన మరో ఇద్దరి స్నేహితులతో కలిసి మరిపెడ మండల కేంద్రానికి వచ్చింది. సినిమాచూసిన అనంతరం చోక్లాతండాలోని తన బంధువుల ఇంటికి ముగ్గురు స్నేహితులు కలిసి వెళ్లారు. రాత్రి అక్కడే ఉండి మరుసటి రోజు 2వ తారీకున ఉదయం నేను మధ్యాహ్నం వస్తానని మీరు వెళ్లిపోండి. అని చామంతి తన స్నేహితులను అక్కడి నుంచి స్వగ్రామమైన తోప్లాతండాకు పంపించింది. చివరకు 5 రోజుల తర్వాత మూలమర్రితండ శివారు పల్లె ప్రకృతి వనం సమీపంలో వ్యవసాయ ఓ బావి చామంతి మృతదేహం ఉందని చుట్టపక్కల వారు బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న మరిపెడ ఎస్సై తాహెర్బాబా వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేపట్టారు.

మా బిడ్డ మృతికి ప్రియుడు వాసు కారణం..

మా బిడ్డ మృతికి కారణం ఆమె ప్రియుడు తేజావత్ వాసుయే కారణమని మృతురాలి తండ్రి బానోతు శ్రీను ఆరోపించారు. మండలంలోని వాల్యతండ గ్రామానికి చెందిన తేజావత్ వాసు అనే ఆటో డ్రైవర్, తమ కూతురు గతంలో ప్రేమించుకున్నారు. మా బిడ్డ మైనర్ తీరకపోవడంతో



పెద్ద మనుషుల సమక్షంతో పంచాయతీ పెట్టి వాసుకు దండుగ వేశాం. అయినప్పటికి వారి ప్రేమ వ్యవహారం నడుస్తుందని, ఈ క్రమంలో మా బిడ్డ మరిపెడకు వెళ్లిన సమయంలో వాసుకు ఫోన్ చేసి తనను పెళ్లి చేసుకోవాలని వాసును వేడుకుంది. దీనికి ప్రేమికుడు వాసు నిరాకరించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన చామంతి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి బోరున విలపించాడు.

మతసామరస్యాన్ని చాటుకున్న ముస్లిం యువకుడు

అయ్యప్ప మాలదారులకు అన్నదానం



నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో శనివారం మతసామరస్యం వెల్లి విరిసింది. షేక్ సలీం, సాదిక్, నిషాన్ పాష అనే ముస్లిం యువకులు తాడిచర్లలో అయ్యప్ప మాల ధరిం చిన సుమారు నలభై మంది మాల దారులకు తన శక్తిమేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మతాలు వేరైన మనుషులంతా సమానమని దేశంలో ఉన్న మనమంతా ఒక్కటే అని చాటుకునేలా కులాలు, మతాలకతీతంగా ముస్లిం కుటుంబం అన్నదాన కార్యక్రమం నిర్వహించి మత సామరస్యాన్ని చాటుకున్న ఆ యువకులను గ్రామస్తులు అభినందించారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి



నవతెలంగాణ-మల్హర్ రావు

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆదేశించారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ఎంపిపి, పిహెచ్ సి చైర్మన్ చింతలపల్లి మలహల్ రావుతో కలిసి తనిఖీ నిర్వహించారు. రోజువారీ సిబ్బంది హాజరు రిజిస్టర్డ్,మెడిసిన్ రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేస్తున్న తాడిచెర్లలోని వైద్యాధికారి భవన నిర్మాణం,తాడిచెర్ల, మల్లారం,ఎఫ్లపల్లి,వళ్లెంకుంట గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత, వేగంగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారికి రాజు,సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడి టీచర్లకు గోల్డ్ మెడల్స్



నవతెలంగాణ-మల్హర్ రావు

సాయిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని అల్ ఇండియా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542. జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగాకాళేశ్వరం జోన్ మల్హర్ మండలంలో అంగన్ వాడి టీచర్లలో ఉత్తమ మహిళ ఉద్యో గులుగా ఎంపికైన గడ్డం పద్మ (మల్లారం జీపి అంగన్ వాడి సెంటర్-3), దూలం అన్నపూర్ణ (పెద్దతూండ్ల జీపి అంగన్ వాడి సెంటర్-3), తోకల రమాదేవి (ఆన్ సాన్ పల్లి జీపి అంగన్ వాడి సెంటర్-1),తమ్మిశెట్టి జయప్రద (తాడిచెర్ల జీపి అంగన్ వాడి సెంటర్-7) తదితరులకు గోల్డ్ మెడల్స్, ప్రసంశ పత్రాలు,అవార్డులు,శాలువాతో ఘనంగా సన్మానాలు,పూలే జీవిత చర్త్రిత గ్రంథం అందజేసినట్లుగా ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్,జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడారు మహానియురాలు సావిత్రీ బాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రములోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు,మెమెంటోలు అందజేసినట్లుగా తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మహాముత్తారం మండలంలో పర్యటించారు. శనివారం ములుగుపల్లి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చినవి రిజిష్టర్ లో ఎలా నమోదు చేస్తున్నారు డాటా ఎంట్రీ ఎంతవరకు అయింది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే యామన్ పల్లి, కోర్లకుంట , స్థంభంపల్లి పిపి, పోలారం అంగన్వాడీ సెంటర్లు కూడా సందర్శించారు. శనివారం వరకు 5 గ్యారంటీ లకు సంబంధించిన 8166 దరఖాస్తులు ఇతర 1153 దరఖాస్తులు మొత్తం 9319 దరఖాస్తులు వచ్చాయి.ఆయన వెంట మండల పరిషత్ అభివద్ధి అధికారి పెద్ది అంజనేయులు, సిడిపిఓ రాధిక ,స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, సూపర్వైజర్లు మమత భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పాగె లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఆశాలు తదితరులు హాజరయ్యారు.

మిషన్ భగీరథ నీటిలో జలగ ?

ఆందోళనలో రుద్రారం గ్రామస్తులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటా పరిశుద్ధమైన తాగునీరు అందించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా మండలంలోని రుద్రారం గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటిలో జలగ కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురివుతున్నారు. తాగునీటిలో జలగ కనిపించడంపై గ్రామపంచాయతీలోని నీటి ట్యాంకును స్థానిక పాలకులు,అధికారులు పరిశుభ్రం చేయక నిర్లక్ష్యంగా వ్యవహారించడమేనా.? అనే సందేహాలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామానికి చెందిన నస్పూరి నాగరాజు శనివారం ఉదయాన్నే తాగునీటిని మిషన్ భగీరథ నల్లాకు పడుతుండగా ఒకేసారి క్యాన్ లోకి జలగ రావడంపై అవాక్కయ్యామని వాపోయారు.

గ్రామంలో పాలకవర్గం, అధికారులు, జీపి సిబ్బంది నిర్లక్ష్యంగానే తాగునీటిలో జలగ వచ్చిందని నాగరాజు వాపోయాడు.ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి తాగునీటిలో జలగ ఎలా వచ్చిందో విచారణ చేపట్టి కారకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మోటు ఒర్రెకు రూ.40 లక్షల నిధులు మంజూరు

తీరనున్న రైతుల రవాణా కష్టాలు

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఒడ్డెపల్లి నుంచి చిన్న ఓదాలకు వేళ్ళు ప్రధాన రహదారిపై ఉన్న మోటు ఒర్రెపై కల్వర్టు నిర్మాణం కోసం రూ.40 లక్షల డిఎంఎఫ్టి నిధులు మంజూరైనట్లుగా మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎంపిపి ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు ఒడ్డెపల్లి మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాల్లోకి వెళ్ళేందుకు రైతులకు,చిన్న ఓదాల గ్రామానికి వెళ్లే ప్రయాణికుల ఏళ్లనాటి రవాణా కష్టాలు తిరనున్నట్లుగా తెలిపారు. మోటు ఒర్రెపై కల్వర్టును మంజూరు చేయాలని గత సంవత్సరం 12వ నెలలో అప్పటి మంథని ఎమ్మెల్యే ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు రైతుల పక్షాన విన్నవించడంతో వెంటనే మంజూరు చేయించడం జరిగిందన్నారు.అడగగానే మంజూరు కల్వర్టు నిర్మాణం కోసం మంజూరు చేయించిన మంత్రికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. త్వరలో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించి,త్వరిగతిన పూర్తి అయ్యేలా చూస్తామని ఈ సందర్భంగా ఎంపిపి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కేశారపు చెంద్రయ్య,వార్డు సభ్యులు బండి స్వామి,కుంట సది,నాయకులు బొబ్బిలి రాజు గౌడ్,బండి సుధాకర్,పుప్పాల రాజు,వేంకటేశ్వర రావు,మురళి,నిరంజన్ పాల్గొన్నారు.



పూరేడుగుట్ట మినీమేడారంను జయప్రదం చేయాలి

- **భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా**





నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని పంచరామి గ్రామ శివారులో ఫిబ్రవరి 16 నుండి జరుగు మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాన్ని పరిశీలించి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా శనివారం మండలంలోని వెంచరామి శివారులో పూరేడుగుట్ట వద్ద జరుగు మినీ మేడారం జాతర కు కావలిసిన మౌలిక వసతుల కల్పన ఏర్పాట్లు పై ప్రాంత ప్రజలతో సమీక్షించి కావలసిన పలు అంశాల వసతుల ఏర్పాటు పట్ల పై ఎమ్మెల్యే కలెక్టర్ ఆరాతీశారు ఈ సందర్భంగా వెంచరామి కాల్వపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు మాట్లాడుతూ జాతరను అన్ని విధాల అభివృద్ధి పరిచి విజయవంతం చేయాలంటే అధిక నిధులు కేటాయించి తక్షణమే రోడ్లు ఏర్పాటు చేస్తే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఎమ్మెల్యేకు కలెక్టర్‌కు ప్రజలు విన్నవించారు.

స్పందించిన ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని వెంచరామి శివారు ప్రాంతంలోగల ఎంతో ప్రాముఖ్యత గల పూరేడు గుట్ట లో జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ జాతరను ఈ ప్రాంతప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటా రని భక్తులకు అనువైన పద్ధతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాల నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ జాతరకు వివిధ గ్రామాల నుండి సుమారు రెండు లక్షల మంది సమ్మక్క సారల దర్శించుకుంటారని తెలిపారు. కావున వారికి గల మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేసేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు ఫిబ్రవరి 16 నుండి ఐదు రోజులు జరిగే జాతర కోసం భక్తులకు రోడ్డు సౌకర్యం మరమ్మత్తు పనులు మంచినీరు టాయిలెట్లు విద్యుత్ సరఫరా, మహిళలకు స్నానా గదులు లాంటి ప్రజలకు అవసరమయ్యే పనులను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఒక కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ఆధ్వర్యంలో అన్ని వసతులను నిర్వహించనున్నట్లు అందుకు అనుగుణంగా ప్రభుత్వ అధికారులను సిద్ధం చేసి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి మాజీ జెడ్పిటిసి ఫోరం సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కాల్వపల్లి వెంచరామి ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనాత్మక కథనాలు రాయాలి : ఎస్పీ కిరణ్‌ఖరే







'నవతెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్-2024 ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

పత్రికలు పరిశోధనాత్మక కథనాలు రాయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ రామ్ నరసింహారెడ్డి, భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమాదేవి వేరు వేరుగా ప్రముఖ దినపత్రిక నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ మంచి జరగాలని, నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా విలేకరులకు, పోలీస్ అధికారులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్, గణపురం రిపోర్టర్ దూలం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దేశ విద్యారంగ పరిరక్షణకు 12న ఛలో పార్లమెంట్

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్**



నవతెలంగాణ-మహదేవపూర్

దేశ విద్యారంగ పరిరక్షణకు ఈనెల 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి మహాదేవపూర్ మండలంలోని జూనియర్ కాలేజీలో ఎన్ఈపీపై సెమినార్ ని ర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా కుమ్మరి రాజు హాజరై మాట్లాడుతూ దేశంలో విద్యారంగ పరిరక్షణకు, విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ చదువు,అందరికీ ఉపాధి కల్పించాలని, జాతీయ స్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావాజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరిస్తున్నారనీ అన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయోద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్, విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం,వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కిస్తూ మొద్దుబారుస్తున్నారని అన్నారు. ఎన్‌టిఏ వంటి సంస్థలను రద్దు చేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ ద్వారా నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకతమై విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో బడా, బహుళజాతి కంపెనీల ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు.

విద్యార్థుల ఆకాంక్షలు నెరవేర్చాలి ....

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7800 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు 7800 కోట్లు ఉన్నాయనీ, సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరి పడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే నియంతృత్వ పోకడలకు పోతే విద్యార్థులు సరైన రీతిలో స్పందించి తీరుతారని హెచ్చరించారు.

ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తా : ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-రేగొండ

రాజకీయ పార్టీల కతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ మండలం కనిపర్తి, నాగుర్ల పల్లి, గోరికొత్త పల్లి మండలం దామారంచపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యాతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై దరఖాస్తుల స్వీకరించారు. కనిపర్తి గ్రామంలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 6 గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలను అమలుపరిచి కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించిందన్నారు. పేద ప్రజలకు వైద్య భారం కాకూడదన్న ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.10 లక్షల వరకు పెంచారని తెలిపారు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించారని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చమని తెలిపారు. భూపాలపల్లి ప్రజలు నమ్మకంతో బారి మెజార్టీతో గెలిపించారని మీరిచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయనని నమ్మకంతో పని చేస్తానని అన్నారు. ప్రజలు ఎలాంటి అవసరం ఉన్న తమ దష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను మోసం చేసే ఎవరినైనా క్షేమించేది లేదన్నారు.

ధాన్యం కొనుగోలులో తరుగుల పేరుతో మోసం చేయవద్దు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల అనేక చెరువులు, కుంటలు తెగిపోయాయి అని వాటి మరమత్తులు అతి త్వరలో చేపడతామని అన్నారు. రానున్న వర్షాకాలం సీజన్ వరకు చెరువులు నింపుతామని తెలిపారు. కనిపర్తి గ్రామ ప్రజల కోరిక మేరకు పరకాల నుండి కనిపర్తి నాగుర్లపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం భూపాలపల్లి వరకు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల వర్షానికి పరకాల కనపర్తి రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైందని వెంటనే మరమ్మత్తులు చేపడతామని అన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించి వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ ప్రత్యేక అధికారి సామ్యూల్, తహశీల్దార్ లు సత్యనారాయణ స్వామి, రవి కుమార్, ఎంపీడీఓ సురేందర్ గౌడ్, ఎంపీపీ పున్నం లక్ష్మి, సర్పంచులు బూడిద సుధాకర్, కుంట తిరుపతిరెడ్డి, జూపాక నీలా నీలంబరం, ఎంపీటీసీ లు బొట్ల కవిత సామ్రాట్, సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, పుల్లూరి బాబురావు, పట్టెం శంకర్, నాయకులు యల్లా హంస రెడ్డి, వల్లకొండ శ్రీనివాస్ రెడ్డి, ఓం శంకర్, మోరే రాజిరెడ్డి, గుండె ప్రసాద్, శ్రీపతి మల్లయ్య, తోట ఈదయ్య, సురేందర్ రావు, మునిగాల స్వామి, ఆలూరి సాంబయ్య, జన్ను ప్రకాష్, జాలిగపు భద్రయ్య, శ్రీపతి శివకుమార్, నడిపెల్లి సంజీవరావు, శిలాపాక కరుణాకర్, పిఏసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, సూర వేణు, సూర సుధాకర్, బండారి దేవేందర్, బోయిని వినోద్, మేకల బిక్షపతి, నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, కొలెపాక సాంబయ్య, లీగల్ సెల్ సీనియర్ నాయకులు బొట్ల తామస్, గండి తిరుపతి గౌడ్, రమేష్, రాజు, రవీందర్, రవి కుమార్ తది తరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని నియమించాలి

టీయూఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి



నవతెలంగాణ-మల్హర్ రావు

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియూఎఫ్) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో నిర్వహించిన ఉద్యమకారుల సదస్సుకు జ్యోతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. అమరుల బలిదానాలతో, ఉద్యమకారుల పోరాటం ద్వారా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా విస్మరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ నేడు ఉద్యమకారులను గుర్తించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, ప్రభుత్వానికి ఉద్యమకారుల ఫోరం తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో పొందుపరిచిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, పెన్షన్, ఉచిత బస్, ట్రైన్ హెల్త్ గుర్తింపు కార్డులు, ఇచ్చి జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్, సీనియర్ ఉద్యమ కారులు ముస్కే ఈశ్వరమ్మ, గడ్డం సమ్మక్క, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఉద్యమ కారులు చొప్పరి రాజు, అక్కపాక సమ్మయ్య, బూడిద సతీష్, మీనుగు నాగేష్, తోకల గణేష్, షేక్ చాంద్ పాష, బండారి యశోద, రౌతు భీమయ్య ముద్రవేణి కిష్టయ్య, బడితెల వెంకటస్వామి, సభాపత్ నాగరాజు, ఆకుల సది, మాచర్ల ఓదెలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-మల్హర్ రావు

విద్యార్థులు, యువత మద్యం,డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కాటారం డిఎస్పీ రాంమ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. కాటారం సిఐ రంజిత్ రావు,కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తో కలిసి శనివారం మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులచే ప్రధాన రహదారిపై ర్యాలీలు,మనవాహారాలు నిర్వహించి,యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు విద్యార్థులు, ముఖ్యంగా యువత చేడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు.డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది యువత జీవితాలు దుర్భరమైనట్లుగా తెలిపారు. యువత మద్యం,మత్తు వ్యసనాలకు బానిస కావద్దన్నారు.ఎక్కడైనా గంజాయి,డ్రగ్స్ విషయం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ విక్రయించిన,సరఫరా చేసిన ఎంతటివారైన కఠిన చర్యలు తప్పవన్నారు.విద్యార్థులు, యువత తమ తల్లిదండ్రుల కష్టాలను గుర్తు పెట్టుకొని క్రమశిక్షణతో చదువుకుంటూ పాఠశాల, కళాశాలకు మంచి పేరు తీసుకవస్తు,ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కొయ్యూర్ ఏఎస్ఐ కుమారస్వామి, కొయ్యూర్ పోలిస్ సిబ్బంది, విద్యార్థులు,యువత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
హనుమకొండ
ఆదివారం జనవరి 07, 2024 www.navatelangana.com

గుప్త నిధుల తవ్వకాల కోసం ప్రయత్నం - ఏడుగురు నిందితులను బైండోవర్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం కామారం గ్రామ శివారులో ఏడుగురు నిందితులు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టిన నిందితులను శనివారం తాసీల్దార్ జగన్మోహన్ రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ రవి రాజ్ తెలిపారు. గురువారం రాత్రి కామారం గ్రామ శివారులో గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేశామన్నారు. అక్కంపేట గ్రామానికి చెందిన రేగుల దశరథం, కామారం గ్రామానికి చెందిన మోరే నాగరాజు,హనుమకొండ జిల్లాకు చెందిన బానోత్ గణేష్, చీకటి సూర్యనారాయణ, భోగి వేణు దండబోయిన సాయి తేజ చెన్నరావుపేట మండలానికి చెందిన రాజులపాటి అంజి లు కలిసి గుప్తనిధుల కోసం కమరం శివారు లోని ఒక వ్యవసాయ క్షేత్రం గురువారం రాత్రి తవ్వకాలు కోసం ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. మరలాంటి నేరాలు చేయకుండ ఉండెందుకు నిందితులను లక్ష రూపాయల పూచికత్తు పై తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ఎదుట బైండ్రెవర్ చేసినట్లు తెలిపారు. ఘటన స్థలం ఉన్న కారును సీజ్ చేసాం అన్నారు నిందితులను పట్టుకున్న వారిలో ఎస్సై ప్రసాద్, కానిస్టేబుల్ రమేష్ , ఖలీల్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ఫిట్‌నెస్ సమస్యలకు చెక్





డాక్టర్ కడిగిన కృష్ణ
సెల్ నెం.8886662626

- **ప్రముఖ ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ కే.కృష్ణ**

నవతెలంగాణ-నయింనగర్

రకాల నొప్పుల సమస్యలు ఉన్న వారికే కాకుండా దీర్ఘ కాలిక నొప్పులతో బాధపడుతున్న వ్యక్తులతోపాటు సాధారణ వ్యక్తులకు కూడా ఫిజియోథెరపీ అవసరం. దీర్ఘకాలిక నొప్పులతోపాటు వివిధ రకాల నొప్పుల సమస్యలకు అత్యాధునిక పరికరాలతో చికిత్స అందిస్తూ మన్ననలు పొందిన ప్రముఖ ఫీజియోథెరపిస్ట్ డాక్టర్ కే.కృష్ణతో 'నవతెలంగాణ' ముఖాముఖి.

నవతెలంగాణ : డాక్టర్ నమస్తే మీరు హన్మకొండలో ప్రముఖ ఫిజియోథెరపిస్టుగా వైద్యసేవలను ఎంతో మందికి అందించి సఫలీకతం అయ్యారని పలువురు తెలియజేశారు. ఈ సందర్భంలో మేముమిమ్మల్ని కలవడం జరిగింది.

డాక్టర్ : నమస్తే అండి.

నవతెలంగాణ : ఫిజియోథెరపీ అంటే ఏమిటి ? సమస్య లేని వారికి ఫిజియోథెరపీ అవసరమా ?

డాక్టర్ : సమస్య ఉన్న వారికే కాకుండా సా ధారణ వ్యక్తులకు కూడా ఫిజియోథెరపీ అవసరం. ఫిజియోథెరపీలో రెండు మూడురకాల మోడల్స్ ఉంటాయి. ఎక్సర్‌సైజ్ ద్వారా ఫీజియోథెరపీ, ఎలక్ట్రోథెరపీ ద్వారా ఫిజియోథెరపీ, మ్యానువల్ థెరపీ ద్వారా ఫిజియోథెరపీ ఈ మూడింటిని కలిపి వివిధ రకాల నొప్పుల తీవ్రతనుబట్టి పేషెంట్ పరిస్థితిని బట్టి ఏది ఎంత అవసరమో దానిని నిర్ధారించి ఫీజుయోథెరపిస్ట్ చికిత్సకోసం ఉపయోగిస్తారు.

నవ తెలంగాణ : ఎలక్ట్రో థెరపీ అంటే ఏమిటి?

డాక్టర్ : ఎలక్ట్రో థెరపీ పరికరాల ద్వారా ఇంటర్ పేరాన్షియల్, అల్ట్రాసౌండ్‌థెరపీ, టెన్స్ ఇలాంటివి చాలా ఉంటాయి. ఇవన్నీ ఒక నొప్పిని కంట్రోల్ చేయడానికి, తగ్గించడానికి ఒక ఎక్స్‌టర్నల్ కరెంటు ద్వారా, రష్యన్ కరెంట్ డైనమిక్ కరెంట్, గాల్వానిక్ ఫారడిక్ కరెంట్ ద్వారా మన బాడీలోకి వేవ్స్ పాస్ అవ్వడం ద్వారా మనకు నొప్పి కంట్రోల్ అవ్వడం మజిల్స్ పనిచేయడం వంటివి జరుగుతాయి. ఎలక్ట్రోథెరపీ అనేది ఫిజియోథెరపిస్ట్ దీర్ఘకాలిక నొప్పులు ఉన్న వ్యక్తులకు చికిత్స కోసం ఉపయోగించే పద్ధతిలో ఒక భాగం మాత్రమే ఇందులో ఇంకా చాలా ఉంటాయి.

నవతెలంగాణ : ఇటీవల వివిధ రకాల నొప్పులతో చాలామంది బాధపడుతున్న పరిస్థితి కారణం ఏమై ఉంటుందంటారు ?

డాక్టర్ : ప్రతి మనిషికి వ్యాయామం అవసరం. సాఫ్ట్‌వే ర్ ఉద్యోగులకు చాలా ఇబ్బందులు ఉంటాయి. వారు వ్యా యామా నికి దూరంగా ఉండడం చూస్తూ ఉంటాం వ్యాయా మం అంటే జిమ్‌లో ఫిజికల్ ఎక్సర్సైజ్ చేసేది కాదు. మానవ బాడీకి బేసిక్ ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల మన జీవన విధానం కానీ శరీరం ఆరోగ్యకరంగా కానీ ఉంటుంది. కావున ప్రతి ఒ క్కరు బేసిక్ ఎక్సర్‌సైజ్ చేయడం పట్ల అవగాహన కలిగి ఉండి క్రమం తప్పకుండా చేసి వివిధరకాల నొప్పులకు గురి కాకుండా ఉండవచ్చు.

నవతెలంగాణ : మీ దగ్గర ఎన్ని రకాల చికిత్స అందుబాటులో ఉన్నాయి ?

డాక్టర్ : అ త్యాధునిక పరిక రాలతో 16 రకాల నొప్పులే కాకుండా వివిధ రకాల నొప్పు లకు మేము చికిత్స చేయడం జరుగు తుంది. వాటిలో మెడనొప్పి, భుజం నొప్పి, మోకాళ్ళ నొ ప్పి, వెన్ను, నడుము, కీళ్ల కండరాల నొప్పి, కీళ్ల మార్పిడి చికిత్స, ఫ్రాక్చర్‌రిహేబ్, యాక్సిడెంట్రిహేబ్,కాలిన గాయాలు మూతివంకరపోవడం, స్పాండిలైటిస్, డిస్క్‌ప్రొలప్స్ లాంటి వే కాకుండా అన్ని రకాల నొప్పులు గల వారికి చికిత్స అందజే సే తగ్గించడం జరుగుతుంది. ఇంకా శరీర పనితీరును మెరు గుపరచడంలో ఫిజియోథెరపీ ఏ విధంగా ఉపయోగపడు తుంది? కంకషన్ నుంచి కోలుకోవడానికి చేయాల్సిన వ్యా యామాలు ఏంటి ? అన్నది ఇప్పుడు చూద్దాం.

మెదడుకు గాయం తగిలిన తర్వాత తక్షణ వైద్య సహాయం తప్పనిసరి. సరైన చికిత్స,త్వరగా కోలుకోవడానికి, కంకషన్ల కోసం ఫిజియోథెరపీ వ్యాయామాల కోసం నిపుణుడిని సంప్రదించాలి.

నవతెలంగాణ : కంకషన్ అంటే ఏమిటి ? వివరిస్తారా ?

డాక్టరు : తలకు నేరుగా గాయం తగిలినప్పుడు లేదా మెదడు వేగంగా కదిలినప్పుడు కంకషన్ సంభవిస్తుంది. కంకషన్ అంటే మెదడు వాస్తవానికి చెడిపోలేదు, కానీ మెదడులోని రక్తప్రవాహం,సెల్యులార్ పనితీరు మార్పుబడతాయి. గాయపడిన ప్రాంతంపై ఆధారపడి, ఇది తాత్కాలిక లేదా శాశ్వతమెదడు పనితీరు సమస్యలకు దారితీయవ చ్చు. వికారం, తలనొప్పి, మైకం, అస్పష్టమైన దష్టి కంకషన్ శారీరక లక్షణాలు.

కంకషన్ కోసం ఫిజియోథెరపీ వ్యాయామాలు

ఫిజియోథెరపిస్ట్ కార్డియోవాస్కులర్, న్యూరోలాజికల్, ఆర్థోపెడిక్ వ్యవస్థలను పరిశీలిస్తాడు. ఒక ఫిజియోథెరపిస్ట్ రోగి కంకషన్ నుంచి కోలుకోవడానికి సహాయం చేస్తాడు.

చికిత్సలో ముఖ్యమైనవి విశ్రాంతి ....

విశ్రాంతిని నిర్ధారించడానికి కంకషన్ తర్వాత శారీరక శ్రమను పరిమితం చేయడం ముఖ్యం. విశ్రాంతి మెదడును రికవరీ మోడ్‌లోకి పంపుతుంది.

మెడ పునరావాసం ....

చాలా తరచుగా కంకషన్‌కు ముందు, ఆ తర్వాత మెడ గట్టిగా లేదా ఉద్రిక్తంగా ఉంటుంది. ఫలితంగా దీర్ఘకాలిక నొప్పిభుజాలకు చేరుకోవచ్చు. ఫిజియోథెరపిస్ట్ వ్యాయామాలు నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా గర్భాశయ థొరాసిక్ వెన్నెముక కదలికను ప్రోత్సహిస్తాయి.

శక్తి పునరుద్ధరణ ....

ఒక కంకషన్ తర్వాత కండరాల బలహీనత,శారీరక ఓర్పును తగ్గిస్తుంది. అందువల్ల ఫిజియోథెరపిస్ట్ లక్షణాలను మరింత దిగజార్చకుండా బలాన్ని పునరుద్ధరించడంపై దృష్టి పెడతారు.

తలనొప్పి చికిత్స ....

కంకషన్ల లక్షణాల్లో తలనొప్పి ఒకటి. తలనొప్పి చికిత్స కోసం ఫిజియోథెరపీలో ప్రత్యేకమైన మసాజ్, స్ట్రెచ్‌లు, కంటి వ్యాయామాలు, విద్యుత్ ప్రేరణ వంటివి ఉంటాయి.

ఏరోబిక్ వ్యాయామ కార్యక్రమం .....

ఫిజియోథెరపిస్టులు బఫెలో కంకషన్ ట్రెడ్‌మిల్ పరీక్ష వంటి గ్రేడెడ్ వ్యాయామ పరీక్షలను ఉపయోగిస్తారు. తేలికపాటి కంకషన్ ఉన్న రోగులలో రికవరీ ప్రక్రియలో ఈ పరీక్షను ఉపయోగించవచ్చు. ఇది ముఖ్యంగా నిరంతర లక్షణాలు ఉన్నవారికి బాగా పనిచేస్తుంది.

అటానమిక్ నాడీవ్యవస్థ పునరావాసం....

తలను పైకి లేపడం, కంప్రెషన్ మేజోళ్ళు ధరించడం, ఆహారంలో ఉప్పు కలపడం. ఒక రోగి నిరంతర అటానమిక్ డిస్ఫంక్షన్ లక్షణాలను అనుభవిస్తే, కింది వ్యాయామాలతో కూడిన ఫిజియోథెరపిస్ట్ ఏరోబిక్ వ్యాయామ కార్యక్రమం సిఫార్సు చేస్తారు.ట్రెడ్‌మిల్ వ్యాయామం,నడక / జాగింగ్,మెట్లు ఎక్కడం..

ఈ వ్యాయామాలు వారానికి మూడుసార్లు 30 నుంచి 60 నిమిషాలు చేయాలి.ఇవి మెదడు,నాడీ వ్యవస్థను ఓవర్‌లోడ్ చేయని విధంగా చేయాలి.ఇది మెదడు కణజాలం సరైన వైద్యంలో సహాయపడుతుంది.

విద్యార్థులు విద్యపట్ల మక్కువ చూపాలి : ఎమ్మెల్యే నాగరాజు





నవతెలంగాణ వర్ధన్నపేట

విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థి, విద్యార్థినీలకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ బుక్స్, పరీక్ష అట్టలను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశీలించి సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ముఖ్యంగా అమ్మాయిలు రాష్ట్రంలో జిల్లా ను మొదటి స్థానంలో ఉండేలా బాగాచదివి పేరు తీసుకోవాలని రావాలని సూచించారు. ఈ పాఠశాలలో స్పోర్ట్స్ విద్యార్థులు చాలా ప్రతిభకలిగిన విద్యార్థులు ఉన్నారనీ భవిష్యత్తులో నేను అండగా ఉంటానని క్రీడలలో ఇంకా బాగా రాణించాలని విద్యార్థి, విద్యార్థినిలకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఉన్న అంగన్వాడీ స్కూలు సందర్శించి పిల్లలలో ముచ్చటించారు. మూడు సంవత్సరాల వయసు లోనే పిల్లలు ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పడంతో ఎమ్మెల్యే ఆశ్చర్యపోయి పిల్లవాడిని గుండెలకు హద్దుకొనీ అంగన్వాడి టీచర్‌కు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆరెల్లి స్రవంతి, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి రమేష్, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, పింగిలి వెంకట నర్సయ్య రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపిటిసి, జెడ్పీటీసీ స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లు, విద్యార్థిని విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమ్ముకున్న పొగమంచు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో శనివారం పొగమంచు కమ్ముకుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడకపో వడంతో లైట్లు వేసుకుని తమ ప్రయాణాన్ని కొనసాగించారు. ప్రజలు పొగ మంచుతో కూడిన చలి తట్టుకోలేక చలి మంటలు వేసుకొని చలిమంట కాచుకున్నారు.



ప్లాస్టిక్ జీవకోటి మనగడకే ముప్పు

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని 8, 9 తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు గ్రీన్ గ్రేస్ ఫర్ రిసోర్స్ ఎన్విరాన్మెంట్ ఎనేబుల్ ఇన్ నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ నిర్మూలించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ సంస్థ అధ్యక్షులు దేశాయి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు మీ ఇంటి దగ్గర ప్లాస్టిక్‌ని వాడుతూ ఉంటారు. దాన్ని వాడకుండా మీ వంతుగా మీరు వారికి చేతి సంచినిచ్చి పంపించే విధంగా చేయాలని పిల్లలకి అవగాహన కల్పించారు. అందరూ కలిసి ప్లాస్టిక్‌ను అంతమొందించాలని పిలుపు నిచ్చారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ దొంతు నరసయ్య, ఆర్.సురేష్, అల్లి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన టీజీఎస్ నాయకులు

నవతెలంగాణ-గార్ల



మండల నూతన ఎస్సైగా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన ఎన్.జీనత్ కుమార్‌ను తెలంగాణ గిరిజన సంఘం అధ్వర్యంలో స్దానిక రక్షకభట నిలయంలో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచమంతటా ఆదరణ పొందిన మానవతావాది రాబిన్ శర్మ రచించిన పుస్తకాన్ని ఎస్సై జీనత్ కుమార్‌కు అందించారు. ఎస్సైను కలిసిన వారిలో సంఘం నాయకులు భూక్య హరి నాయక్, మాళోత్ శాంతకుమార్, ఎల్.శ్రీను, బి.పూల్ సింగ్, బి.శ్రీను తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ప్యానెల్ టీం

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలను శనివారం ప్యానల్ టీం తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా ప్యానల్ టీం ప్రత్యేక అధికారి డిసిఎస్ శర్మ నేతృత్వంలో కొనసాగింది. ఉపాధ్యాయుల విద్యా బోధన, పాఠశాల తరగతి గదుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, మెనూ ప్రకారం ఆహారం అందుతుందా, విద్యార్థులకు సౌకర్యాలని అందుతున్నాయా అనే అంశాలపై ప్యాండల్ టీం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్‌రావు,ఉపాధ్యాయులు రవి,నర్సింగ్, అనురాధ, రామన్న, హరినాధం, పాపయ్య, హాస్టల్ వార్డెన్ సురేందర్ పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన తహసీల్దార్

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ జిల్లా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను గూడూరు తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా శనివారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను, విద్యాసదస్స కరపత్రం గూడూరు మండల నోడల్ ఆఫీసర్ చీర బిక్షపతి ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ మహబూబ్ అలీ, మండల అధ్యక్షులు సోమ రవి, మండల ఉపాధ్యక్షులు ఆదినారాయణ, జిల్లా కమి టీ సభ్యులు మేడజగ్గయ్య, కోశాధికారి నరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

- మహబూబాబాద్ జిల్లా జెడ్పీ సీఈవో రమాదేవి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజాపాలన అభయహస్తం ఆరోగ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నేటితో ముగిసిందని జిల్లా జెడ్పి సిఈఓ రమాదేవి, ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ రాజు అన్నారు. మండలంలోని బంజర వస్త్రం తండా, పార్వతమ్మ గూడెం గ్రామాలలో దరఖాస్తులను శనివారం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను మండలంలోని వివిధ గ్రామాలలో ప్రతీ ఒక్కరి నుంచి తీసుకున్నామని, అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా నిర్వహించామన్నారు. దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో మొత్తం 15,457 కుటుంబాలు ఉండగా 15,912 దరఖాస్తులు వచ్చాయన్నారు. కాగా రేషన్‌కార్డు, ఇతర వాటికోసం 4,210 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చాయని 20,122 దరఖాస్తులు వచ్చాయన్నారు. వివిధ అవసరాల నిమిత్తం ఉన్నవాటి కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు చిర్ర లక్ష్మీ జనార్ధన్ రెడ్డి, జయ మాన్సింగ్, పరుపాటి రుక్మిణి వెంకటరెడ్డి, పెరుమాండ్ల గుట్టయ్య, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి రామారావు, టీం లీడర్లు ఎంపీడీవో శేషాద్రి, తాసిల్దార్ రాజు, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, సందీప్, మండల వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, ఏపిఎం వరదయ్య, రెండు టీంల సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగి అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి అన్నారు. పార్వతమ్మ గూడెం గ్రామంలో శనివారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలను బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. గ్రామాలలో ఎంతమందికి ఏమి అవసరాలు ఉన్నాయని గుర్తించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.దీని ద్వారా అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పులేకుండా కాగితాలను పూరించేందుకు గ్రామాలలో కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెల్ప్ డెస్క్‌లను కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల అభివృద్ధి లక్ష్యమని తెలి పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, సర్పంచ్ పరుపాటి రుక్మిణి వెంకట రెడ్డి, ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఐదవ తరగతిలో విద్యార్థులకు ప్రవేశం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదివేందుకు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల గురుకులం రీజినల్ కోఆర్డినేటర్ అగస్టిన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న గిరిజన బాల బాలికలు 5వ తరగతి 2023-24 విద్యా సంవత్సరం కొరకు ఆన్‌లైన్‌లో ఈనెల 6 నుంచి 20వ తేదీలోపు మీసేవ కేంద్రాల్లో రూ. 100లు చెల్లించి ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఆయా జిల్లాలోని గిరిజన బాల, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని అగస్టిన్ కోరారు.

నాలుగు రోజులు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ప్రాంతంలో గల వివిధ గ్రామాలకు నాలుగు రోజులపాటు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా బంద్ ఉండదని సంబంధిత శాఖ ఏఈ రాంచరణ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారి వెడల్పు పనులు ముమ్మరంగా సాగుతున్నందున కాటాపూర్ వైపు వెళ్లే పైపులైను మరమ్మతులు చేపడుతున్నారని వివరించారు. దీంతో మరమ్మతులు పూర్తయ్యేవరకు కాట్టాపూర్ ప్రాంతానికి నీటి సరఫరా ఉండదని, ఆయా గ్రామస్తులు ప్రజాప్రతినిధులు గమనించాలని ఆయన కోరారు.

హేమాచలంలో యాత్రికుల సందడి

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచలం శనివారం యాత్రికుల సందడితో కళకళలాడింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. మేడారం వెళ్లే మార్గంమధ్యలో ఉన్న ఈ క్షేత్రాన్ని దర్శించి మొక్కులు తీర్చుకుంటు న్నారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన వారికి ఆలయ చరిత్ర, స్థల పురాణంను అర్చకులు వివరించారు.

గుండెపోటుతో డీలర్ మృతి

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని బండ్లగూడం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మద్దెల అంజయ్య గుండె పోటుతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి వారి మృతదేహానికి పూలమాల వేసి నివళులర్పిచారు. బాధిత కుటుంబ సభ్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు ఉప్పలయ్య, సంజీవరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చలిమయ్య మృతి తీరని లోటు

నవతెలంగాణ-కొడకండ్ల



చలిమయ్య మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనంతోజు చలిమయ్య, మండలాఅధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ అన్నారు. కరుడుగట్టిన నిప్పుల నికాసైన కార్యకర్తగా అనేక కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడు వెన్నుదండిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ లీడర్ ప్రవీణ్ రావు, కోఆప్షన్ మెంబర్ నసీర్, మాజీ ఉపసర్పంచ్ వనం మోహన్, కాంగ్రెస్ నాయకులు సోమయ్య, ఉపేందర్, మనోహర్, వీరన్న, యాకూబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము శరత్ తల్లి కొమ్ము ఉప్పలమ్మ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు సతీమణి సంధ్యారాణి, కుమారుడు యశ్వంత్ రావు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎల్లవేళలా కుటుంబానికి అందుబాటులో ఉంటామని మనో ధైర్యాన్ని కలిగించారు. వీరి వెంట బొమ్మ వెంకన్న, మక్కా వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేయుచున్న సంక్షేమ పథకాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, ఇతర సంస్థలలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు 2022-23 విద్యాసంవత్సరంలో వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు పొందుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సహాయ కార్మిక కమిషనర్ పి.జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఫిబ్రవరి 15లోపు జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. 10వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, లా తదితర కోర్సులు పాసైనవారికి మార్కుల ఆధారంగా వెయ్యి నుంచి రెండు వేల వరకు స్కాలర్‌షిప్ మంజూరు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
హనుమకొండ
ఆదివారం | జనవరి 07, 2024 | www.navatelangana.com

కార్యకర్తల కుటుంబాలకు చల్లా పరామర్శ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అనుముల ప్రతాప్ తల్లి అనుములలక్ష్మి కొద్దిరోజుల క్రితం మృతిచెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పల్లారుగూడ మహారాజ్ తండాకి చెందిన బీఆర్ఎస్ నాయకులు బానోతు ధర్మానాయక్ తండ్రి బానోతు మంగ్య నాయక్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కందగట్ల నరహరి, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపిటిసి కొనకటి రాణి మొగిలి, కర్దూరి సంపత్, పెండ్లి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రధానోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి పెండెం రాజు, తాటికాయల కుమార్ శ్రీ సజన్ ప్రసాద్ రావులు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో రెండు జిల్లాల ఆధ్వర్యంలో 80 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యాలయం దీన్ దయాల్ నగర్ హంటర్ రోడ్ లో ఇట్టి సన్మాన కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు.

సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి , మరియు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కిట్స్‌లో ఘనంగా ముగిసిన ఐడియాథాన్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, హెచ్ఆర్‌డీ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కిట్స్ వరంగల్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ టెక్నికల్ క్లబ్ ఆధ్వర్యంలో స్టూడెంట్ టెక్నికల్ ఈవెంట్ ఐడియాథాన్ ప్రోగ్రాం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నిట్ వరంగల్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాలకు అలవాటు పడాలన్నారు. విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారడానికి దానిని ఉత్తమ అభ్యాసంగా పరిగణించాలన్నారు. విద్యార్థులు తమ సాంకేతిక రంగానికి సంబంధించిన వినూత్న ఆలోచనలను రూపొందించేందుకు, అత్యంత సంక్లిష్టమైన వాటిని పరిష్కరించేందుకు ఉచితంగా సహాయం అందజేస్తున్నారని తెలిపారు. సమాజం సమస్యలు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆలోచనలను జ్యూరీకి అందించడం హర్షణీయమన్నారు. సామాన్యుల అవసరాల కోసం స్టార్టప్‌లను ఉత్పత్తి చేయడానికి తాజా సమస్యలను విశ్లేషించి మూల్యాంకనం రూపొందించాలన్నారు.

విద్యార్థులు సరైన కార్యాచరణ ప్రణాళికాబద్ధమైన అమలుతో కలిసి విజయవంతమైన ఇంజనీర్‌గా మారవచ్చన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఈవెంట్ "ఐడియాథాన్‌లిను విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, వి.సతీష్‌కుమార్‌లు డీన్స్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లను, విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ వి.శంకర్, విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్ ఎం.నర్సింహారావు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.విజయ్‌కుమార్, ఫ్యాకల్టీ ఇంచార్జ్, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, సియస్ఈ విభాగపు డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, విభాగాధిపతి ఫిజికల్ సైన్సెస్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, డీన్‌లు, హెచ్‌డిలు, జ్యూరీ సభ్యులు డాక్టర్ డి.కుమార్, ఐఐసి మెంబర్ ధతి, టెక్నికల్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.బద్రీనారాయణ్, విద్యార్థి ప్రతినిధులు, జైద్, సాత్విక్, నితీష్, రిషిత్, శశి, వర్షిత, స్నేహ, అద్విక్, అక్షయ్‌తో పాటు110 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ దేవత విగ్రహప్రతిష్టలో రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ప్రజలంతా ఐక్యంగా జరుపుకోవటం గ్రామానికి శాంతి సౌభాగ్యాలకు నెలవుగా ఉం టుందని పరకాల ఎమ్మెల్యే రేవూరిప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండలంలోని కొత్తగట్టు గ్రామంలోని శ్రీ పరమేశ్వర దివ్య శివలింగ సహిత గణపతి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాలయంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాలను ప్రారంభించారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, స్థానిక సర్పంచ్ బొల్ల నరేష్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నాగరాజుకి అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి మార్నేని వెంకటేశ్వర్లు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పైడ్ల సంపత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కొత్తగట్టు లో శ్రీపరమేశ్వర దివ్య శివలింగ సహిత గణపతి గ్రామదేవత యంత్ర విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్ల నరేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శి లెతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమార్ స్వామి, దామేర వైసీపీ జాకీర్ అలీ, కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, నీరుకుళ్ళ తిరుమల గిరి సర్పంచ్లు అర్షం బలరాం,రంపిసా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ రీజినల్ లెవెల్ లో ప్రాజెక్టు సంపూర్ణకు గురుకుల పాఠశాల ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వరంగల్ రీజినల్ లెవెల్ లో సంపూర్ణ ప్రాజెక్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుభాషిని దేవి తెలిపారు. గత ఏడాది జూన్ నుండి ఇప్పటివరకు పాఠశాలలో జరిగిన ఆక్టివిటీస్ మీద అబ్జర్వేషన్ చేయడానికి హైదరాబాద్ నుండి ప్రాజెక్టు సంపూర్ణకు సంబంధించిన టీం మిస్సెస్ డకోటా లీన్ పీటర్సన్, ట్రేట్కనర్ మనీ చందన శనివారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధి గురించి విద్యార్థులతో సంభాషించారు. తరగతులను సందర్శించి విద్యార్థుల భావోద్వేగాలను పంచుకున్నారు. పాఠశాల యజమాన్యంతో మాట్లాడి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఉ

పాధ్యాయులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. హెచ్ఎం సుభాషిని దేవి, ఉపాధ్యాయులను బంద సభ్యుల అభినందించారు.

డివిజన్‌లలో ప్రజాపాలన విజయవంతం

నవతెలంగాణ-మట్టెవాడ

మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేరకు ప్రతి డివిజన్లో ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు తీసుకుంటున్నారని టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్లో చివరి రోజు ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులతో నాయకులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ భాష పాక సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్, గుల్లపల్లి రామకృష్ణ, యువజన కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షులు ఎర్రం కమల్, కాంగ్రెస్ నాయకులు పూలే పాక విశాల్ బాబు, సర్దార్ జస్బీర్ సింగ్, కోగీల యాకుబ్, కట్యూరి అన్వేష్, కొండమీది సదానందం, ఎర్రం లక్ష్మణ్ ,అధికారులు వార్డు ఇన్చార్జ్ వాస్కుల రాజు ఆర్పీలు అధికారులు పాల్గొన్నారు.

26వ డివిజన్ కమేల దగ్గర ఉన్న కమ్యూనిటీ హాల్లో డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పథకాల దరఖాస్తు ప్రక్రియను ప్రజలకు చేరువయ్యేలా చూస్తూ విజయవంతంగా ముగించారు. ఓరుగంటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో డివిజన్లో దరఖాస్తు చేసుకొని ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకునేలా వారిని ప్రోత్సహించి ఆఖరి రోజు దరఖాస్తు ప్రక్రియను ప్రజలచేత కలసి విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి రాజేష్ జన్ను భాస్కర్, కర్రె రమాదేవి, ఎనుగందుల సురేందర్, వంగపల్లి సతీష్, చిన్న భాస్కర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంక్షిప్త ఓటర్ జాబితా విడుదల

నవతెలంగాణ-శాయంపేట

2024 ప్రత్యేక సంక్షిప్త ఓటర్ జాబితాను శనివారం శాయంపేట జీపీలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ఆధ్వర్యంలో బీఎల్వోలు విడుదల చేశారు. నూతనంగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఓటర్ జాబితాలో తమ పేర్లను పరిశించుకోవాలని సూచించారు. తప్పులుఉంటే మరల సవరణ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు రత్నమాల, శ్వేత, జ్యోత్స్న, సదయ్య పాల్గొన్నారు.

అలంఖానిపేటలో ఇంటింటికి అక్షింతలు

నవతెలంగాణ-నెక్కొండ

అయోధ్య శ్రీరామ మందిరం నుంచి మండలంలోని అలంఖానిపేట గ్రామంలో రామాలయంకు వచ్చిన అక్షింతలను ఇంటింటికి గ్రామ సర్పంచ్ అనంతలక్ష్మీరవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, రామాలయ కమిటీ చైర్మన్ రాగిరి రవీందర్‌తో కలిసి పంపిణీ చేశారు. గ్రామంలో శోభాయాత్ర చేపట్టి ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను అందిస్తుండగా ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ శోభాయాత్రలో పాల్గొన్నారు. అర్చకులు శ్రీనివాస్‌శర్మ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట జనవరి 22న జరుగుతున్న శుభసందర్భంగా అంక్షితలను ఇంటింటికి పంపిణీ చేస్తూ సకల శుభాలు కలుగాలంటూ గ్రామంలో పాడిపంటలు విలసిల్లాలంటూ రామాలయంలో పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య వార్డు సభ్యులు యాకలక్ష్మీఉపేందర్, వెంకన్న యాకయ్య, శ్రీనివాస్,సురేందర్,గోపాల్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి గ్యారెంటీ పథకాలు ఖాయం

నవతెలంగాణ-నెక్కొండ

దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరి ఆరు గ్యారెంటీల అమలు ఖాయమని నెక్కొండ సర్పంచ్ సొంటిరెడ్డి యమునరంజిత్‌రెడ్డి అన్నారు. నెక్కొండ జీపీలో సర్పంచ్ యమునరంజిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామసభకు తహసీల్దార్ రాజ్‌కుమార్‌తోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో 14 కౌంటర్ల ద్వారా 2078 దరఖాస్తులు స్వీకరించామని ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరభద్రయ్య, వార్డు సభ్యులు ప్రశాంత్, దిలీప్, భానుప్రకాష్, శిరీషరాము, సాంబయ్య, రమేష్, స్వప్న, మణిమాంబీ, ప్రభ, సుల్తానా, ఎస్సై జానీపాష, మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్‌రావు, ఏఈ చిరంజీవి, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నెక్కొండలో శనివారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో స్వీకరించినట్లు కార్యదర్శి సదానందం చెప్పారు.

నెక్కొండ రూరల్ : మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు దరఖాస్తుదారులు క్యూ కట్టారు. గ్రామసర్పంచ్ యండి మహబూబ్‌పాష అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఎంపీటీసీ కర్ర సుకన్యాచెన్నారెడ్డి, ఏపీయం శ్రీనివాస్, కార్యదర్శి ఉస్మాన్‌పాష తదితరులు హాజరయ్యారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ రమేష్ అన్నారు.శనివారం మండలంలోని రామవరం సర్పంచ్ కొడారి రవి అధ్యక్షతన నిర్వహించిన విససిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధన్యతనిచ్చి సంక్షేమాభివృద్ధి చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తుందన్నారు. అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వికొసిత్ భారత్ సంక్ప యాత్ర ఉద్దేశాన్ని ప్రతిబింభించే చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి వీరేష్, వార్డు సభ్యులు కొరబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఉపాధ్యాయురాలికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ పోలీసు స్టేషన్ పరిధి రామారం పెట్రోల్ బంకు ముందు శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయురాలు తీవ్రగాలయ్యాయి. హనుమకొండ నుండి కరీంనగర్ వైపుగా రామారంలోని స్కిల్ స్టోక్ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న సునయన (27) తన ద్విచక్రవాహనంపై వెళుతుంది. ఈ క్రమంలో వీరి ద్విచక్రవాహనాన్ని ఓవర్ టేక్ చేస్తున్న మరో ద్విచక్రవాహనం వీరి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో సునయన ప్రక్క నుండి వెళుతున్న లారీ కింద పడగా వాహనం నడుపుతున్న వ్యక్తి ఎడమ వైపున క్రింద పడ్డారు. వీరిలో సునయన రెండు కాళ్ళు, పొట్ట క్రింది భాగం లారీ కింద పడి నుజ్జునుజ్జు అయ్యాయి. దీంతో సుమారు గంటకు పైగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కేయూ ఇన్ స్పెక్టర్ ముసుకు అబ్బయ్య ఎస్సై సురేష్, ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని ట్రాఫిక్ అంతరాయాన్ని క్రమబద్దీకరించారు. అనంతరం108 అంబులెన్స్ వాహనానికి సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ ఫస్ట్ రెస్పాండర్ యుగంధర్ ఆమెకు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

నవతెలంగాణ-మహాముత్తారం

సమగ్ర గిరిజన అభివద్ధి సంస్థ ఏటురునాగారం ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు జాకారం మరియు కాటారం యూత్ ట్రైనింగ్ సెంటర్ లలో వేర్ హౌస్ అసోసియేట కోర్సులో రెండు నెలలపాటు ఉచిత శిక్షణ, వసతి కల్పించి వివిధ ప్రైవేట్ కంపెనీల నందు ఉపాధి అవకాశాలు కల్పించబడును. శిక్షణాకాలంలో శిక్షణకు అవసరమగు మెటీరియల్, నోట్ బుక్స్ పెన్ యూనిఫామ్ షూస్ అందించబడును. ఈ శిక్షణ తీసుకొనుటకు కావాల్సిన అర్హతలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులై ఉండవలెను.2. కనీస చదువు 10వ తరగతి పాస్ అయి ఉండవలెను 3.18 నుంచి 30సం. ల వయస్సు కలిగి ఉండవలెను. శిక్షణ అనంతరం బహుళజాతి కంపెనీలకు సంబంధించిన సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించ బడును. నెలకు రూ.12వేల నుండి రూ. 20వేల వరకు జీతం ఉంటుంది. కావున పైన తెలుపబడిన శిక్షణ యందు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు తేదీ 08.01.2024 నాడు జాకారం మరియు కాటారం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రారంభమగు శిక్షణకు ఉదయం 11 గంటలకు హాజరు కాగలరని ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ ఎటునాగారం గారు తెలియజేసినారు.పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9949614348లో సంప్రదించాలన్నారు.

రూ.2.50 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన కందునూరి అంజలి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చెరింది.వైద్య ఖర్చుల కోసం సహాయ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీదర్ బాబును ఆశ్రయించారు.ఇందుకు మంత్రి దుద్దిళ్ల రూ.2.50 లక్షలు సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు.శనివారం ఆసుపత్రి సహాయకులు బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఇందుకు మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యారంగ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూదే కీలక పాత్ర అని మండల విద్యా శాఖ అధికారి రాంకిషన్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయం ఆవరణలో పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ టీఎస్ సంఘం 2024 సంవత్సర క్యాలండర్‌ను ఎంఈఓ రాంకిషన్‌రాజ్ సమక్షంలో తహశీల్దారు చల్ల ప్రసాద్, ఎంపీడీఓ రామక్రిష్ణ, పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు చాడ సుదర్శన్‌రెడ్డిలు ఆవిష్కరించి విద్యా సంబంధ విషయాలను గూర్చి చర్చించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటర్స్ రాజిరెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సదానందం, మురళీధర్, దేవెందర్‌రెడ్డి, నాగరాజు, విష్ణుమూర్తి, శివకుమార్, మధుకర్‌రెడ్డి, సృజన, శ్రీధరస్వామి, కవిత, శకుంతల, యాదగిరి, బలరాంనాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఒకరోజు సమ్మె

నవతెలంగాణ-మహాదేవపూర్

మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్త సమ్మెలో భగంగా జిల్లా నాయకుల పిలుపుమేరకు ఈ నెల 9 న ఒక రోజు సమ్మెకు వెళ్తున్నట్లు మండల అధ్యక్షులు .కాల్వపల్లి శారద ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారి వినతిపత్రాన్ని అందించారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలని లేదంటే విద్యార్థులకు భోజన అందించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్ బిల్లుల చెల్లింపులు అధికారులు జాతకం చేస్తున్నారని దీంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని వినతిపత్రం కోరారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికులు సుజాత మల్లమ్మ బుజ్జమ్మ పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం శనివారం ముగిసింది.ఈ నేపథ్యంలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు మండలంలోని 15 గ్రామాల్లో మొత్తం 9,107 దరఖాస్తులు వచ్చినట్లుగా మండల స్పెషల్ అధికారి అవినాష్,ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు.వచ్చిన అర్జీలను కలెక్టర్ ఆదేశాల మేరకు ఆన్లైన్లో చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ 16 వరకు ఆన్లైన్లో నమోదు పూర్తి చేయనునట్లుగా తెలిపారు.మండలంలోని రుద్రారంలో 1107, కొండంపేటలో 304,దుబ్బపేటలో77, మల్లంపల్లిలో 78,చిన్నతూండ్లలో 297,ఇప్పలపల్లిలో 232, అడ్వాలపల్లిలో226,తాడిచెర్లలో 2,629,ఎడ్లపల్లిలో 443,కొయ్యూర్ లో 358, నాచారంలో 389,ఆన్ సాన్ పల్లిలో 427,వళ్లెంకుంట లో 696, పెద్దతూండలో 844, మల్లారంలో 1000 గ్రామాల్లో మొత్తం 9.107 దరఖాస్తులు లబ్ధిదారుల నుంచి కౌంటర్ నిర్వాహకులు స్వీకరించారు.

మహాదేవపూర్‌లో...

మహాదేవపూర్ : మండలంలోని గత నెల 28 నుండిఈనెల 6 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటా పథకం కిందలబ్ధిదారుల నుండిదరఖాస్తులు స్వీకరించగామహాదేపూర్ మండలంలోని18 గ్రామపంచాయతీ నుండిఈరోజు వరకు10,500 దరఖాస్తులు వచ్చినట్టుఎంపీడీవో రవీంద్రనాథ్ఎంపీవో ప్రసాద్ తెలిపారువచ్చిన దరఖాస్తులన్నిటినిఆన్లైన్ చేయడం జరుగుతుందిఆన్లైన్ చేయడం జరుగుతుంది వారి పేర్కొన్నారు

గణపురంలో ...

గణపురం : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుండి 13759 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగియడంతో 17 గ్రామ పంచాయతీల నుండి 13759 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీ ల కోసం ప్రభుత్వం ఈనెల 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునివ్వడంతో గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చేశామన్నారు నేటితో ముగియడంతో పై దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తు ఫామ్ లను ఆన్లైన్ చేస్తామన్నారు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వీకరిస్తామన్నారు

ఆర్‌టీఐ రక్షణ వేదిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్ రావు

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కషి చేయాలని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ గౌడ్,ఏఎస్ఐ కుమారస్వామి అన్నారు.మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో శనివారం సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలని, పిలుపునిచ్చారు.అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని,ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ మాట్లాడారు పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్య ప్రజలను మరింత పేదలుగా మారుస్తున్న పాలకవర్గాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ధనిక వర్గాల విధానాల వలన పేదలు మరింత పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులుగా మారిపోతున్నారని ఒక్క శాతంగా ఉన్నటువంటి పెట్టుబడిదారీ వర్గం 99 శాతంగా ఉన్న కష్టజీవుల యొక్క కష్టార్జితాన్ని దోచుకోవడం ద్వారానే సంపన్న వర్గాల యొక్క సంపద విపరీతంగా పెరిగిపోతూ కార్మిక వర్గం కడు పేదరికంలోకి నెట్టబడుతుందని బికేఎంయూ జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి పాలకులపై ధ్వజమెత్తారు. శనివారం పెగడపల్లిలో దోమ రాకేష్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రమజీవుల, కష్టజీవుల, శ్రమ శక్తిని లాభాల పేరుతో దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా ఆదాని ఎదిగాడని అన్నారు. డూంబర్గ్ మిలియనియర్స్ రియల్ టైం ఇండెక్స్ ప్రకారం ఆదాని వ్యక్తిగత సంపద ఒక్కరోజే రూ.770 కోట్ల డాలర్లు వృద్ధిచెంది రూ.9760 కోట్ల డాలర్లకు ఎదగడం అంటే కష్టజీవుల యొక్క కష్టార్జితాన్ని దోచుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు జాతి సంపదను కాంట్రాక్టర్ల పేరుతో దోచిపెడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని బొందపెట్టి ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని, రిజర్వేషన్లను రక్షించుకొనుటకు ఇండియా కూటమిని గెలిపించాలన్నారు. ఇందుకు గ్రామ స్థాయి నుండి సీపీఐ సభ్యత్వాలను చేర్పించి ఉద్యమాలను నిర్మించడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చోదక శక్తిగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన 99వ సభలో నాయకులు మధునరాజు కుమారస్వామి, జ్యోతి, వీరస్వామి, వెంకటలక్ష్మి, దీన, హనుమకొండ జిల్లా సీపీఐ సమితి సభ్యులు నేదునూరు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సాయిరెడ్డి పల్లెకు చెందిన పెండ్లి రాములు మృతిచెం దగా మృతుడి కుమారులు పెండ్లి నర్సయ్య, మహేందర్‌ల కుటుంబ స భ్యులు పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్‌లు పరామర్శించి సంతాపం తెలిపారు. ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శ రాచకొండ రఘు, గ్రామపార్టీ అధ్యక్షులు బిచ్చా, ఓరుగంటి రాములు, మేడిద సంజీవరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి రవి, ఎన్ఎస్‌యూఐ నాయకులు రవికుమార్, యాకయ్య, స్వామి, సురేష్, అశోక్, రాజులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం, కాళేశ్వరం అనుబంధ ఆలయమైన రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా శని వారం రోజున ఉదయం 10 గంటల నుండి రామాలయం అర్చకులు ఆరుట్ల రామాచారి, వేద పండితులు వైకుంఠపాండా, ముఖ్య అర్చకులు పి.ఫణీంద్ర శర్మ, వెల్ది శరశ్చంద్రలు ప్రత్యేక తులసి అర్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమములో దేవస్థాన సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సర్పంచ్ వి.వసంత,మోహన్ రెడ్డి తులసి దళములు సమర్పించి న దాత సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అర్చకులు, మరియు కాలేశ్వరం గ్రామస్తులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ నేషనల్ గేమ్స్‌కు ఎడ్లపల్లి విద్యార్థి

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ హ్యాండ్ బాల్ నేషనల్ గేమ్స్‌లో మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి లక్ష్మీ సమ్మయ్య దంపతుల రెండోవ కుమారుడు విజయగిరి సాయి కష్ణ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికై ఆడాడు. ఇందుకు తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి సాయిని అభినందించారు. సాయికృష్ణకు క్రీడాపరంగా చాలా ఆసక్తి ఉన్నందున తెలం గాణ హ్యాండ్ బాల్ కోచ్ ఏ.ప్రవీణ్ కుమార్ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగిన ఆటలో ఎంతో నైపుణ్యత కనబరిచి దాన్ని గుర్తించినందుకు తల్లిదండ్రులు కోచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హర్యానా హిసారలో అండర్ 19,ఎస్ టి ఎఫ్ హ్యాండ్ బాల్ నేషనల్ గేమ్ ఈనెల 5 నుండి 9వరకు జాతీయ హ్యాండ్‌బాల్ నేషనల్‌గేమ్స్ ఆట మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ హ్యాండ్ బాల్ టీం ప్రథమ స్థానం రావాలని గ్రామస్తు లు ఆకాంక్షించారు.సాయిటీంలో మహబూబ్నగర్ హ్యాండ్ బాల్ సంఘం సభ్యులు వేణుగోపాల్ బాలరాజ్. మహమ్మద్ హుస్సేన్. పద్మని. శంకర్ పాల్గొన్నారు.

గణపురం తహశీల్దార్‌గా మురళీధర్ రావు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల తహసిల్దార్ గా మురళీధర్ రావు శనివారం బాధ్యతలు చేపట్టారు . కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న మురళీధర్ రావు గణపురం తాహ సిల్దార్ గా వచ్చారు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ సతీష్ కుమార్ బదిలీపై కలెక్టరేట్ కు వెళ్ళాడు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మురళీధర్ రావుకు సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు